తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 130
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 27-11-2023



ఏదీ తనంత తాను
నీ దరికి రాదు,
శోధించి
సాధించాలి,
అదే ధీరగుణం.
...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా



ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది గెలుపు నాదే
అంటే కాదురా బై నాదే అన్నట్టుగా సాగుతోంది ప్రచారం..

మీటింగులకు మాత్రం కుప్పలు కుప్పలుగా జనాలు
ప్రతి పార్టీ మీటింగ్ కు అటెండ్ అవుతున్నారు..

దీనమ్మ జీవితం
ఇంతమంది జనాలు ప్రతి పార్టీకి వస్తున్నారంటే
ఓట్లు ఎవరికి ఎక్కువ పడతాయో భయ్యా...


పైసలక అమ్ముడు పోయే జనాలని చూస్తే
నాయకులకు గిట్లనే తయారవుతారు మల్ల...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్
... 2 లో





గజ్వేల్ గ"మ్మత్తు" రాజకీయం
2 లో



జననేత కి జన్మదిన శుభాకాంక్షలు
3 లో



# ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయం

## శేరిలింగంపల్లి రోడ్ షోలో రేవంత్ వ్యాఖ్యలు

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శేరి లింగంపల్లి నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని డిసైడ్ అయ్యారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటూ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శేరి లింగంపల్లి నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని డిసైడ్ అయ్యారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటూ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను గల్లీ నుంచి ఢిల్లీ వరకూ తీసుకెళ్లి తన గళాన్ని వినిపించిన రేవంత్ రెడ్డిని నమ్మండి అంటూ ప్రజలను కోరారు. కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వమని ప్రజలకు విన్నవించుకున్నారు. ఈ పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజు సచివాలయానికి రాలేదని, పాలనను ఇంటి నుంచే కొనసాగించారని విమర్శించారు.

ప్రజా గాయకుడు గద్దర్ కేసీఆర్‌ను కలిసేందుకు ప్రగతి భవన్‌కు వెళితే మూడు గంటల పాటు గేటు బయట నిలబెట్టారని మండిపడ్డారు. ప్రజల ధనంతో నిర్మించిన ప్రగతి భవన్‌లో ప్రజలు వెళ్లేందుకు అవకాశం ఇవ్వలేదన్నారు. అందుకే వాటి గేట్లు బద్దలు కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు. ఈసారి కేసీఆర్‌కి అధికారమిస్తే తన మనవడిని మంత్రిని చేస్తారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరతామన్నారు. టీఎస్పీఎస్సీ ద్వారా పరీక్షలు నిర్వహించి వాటిలో ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. తద్వారా నియామకాల్లో అవకతవకలు జరిగి నిరుద్యోగుల జీవితాలతో ఈ ప్రభుత్వం చలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిసిన నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు కానీ.. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలొచ్చాయని విమర్శించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న 30లక్షల మంది నిరుద్యోగుల సమస్యలను పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఘాటుగా స్పందించారు. తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో వేల ఎకరాల

మిగతా 2 లో







# బర్రెలక్క శిరీషను గాంధీతో పోలుస్తూ సపోర్ట్

## మేధావులతో పాటు సెలబ్రిటీల మద్దతు

జయభేరి, హైదరాబాద్ :

కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క శిరీషకు అనూహ్యంగా మద్దతు పెరుగుతుంది. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి ఇప్పటికే బర్రెలక్క చాలా ఫేమస్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో ఒంటరి పోరు చేస్తున్న బర్రెలక్కకు స్థానికంగా మద్దతు లభించడంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బర్రెలక్కకు రోజు రోజుకు ఆదరణ పెరగుతుండటంతో ప్రత్యర్థి వర్గాల తట్టుకోలేక దాడి కూడా జరిగింది. దీంతో బర్రెలక్క తనకు రక్షణ కల్పించాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు శిరీషకు 2+2 సెక్యూరిటీ కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశాలిచ్చింది. దీంతో నిర్విరామంగా నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ..తన మాటలతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అయితే తనపై దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ బర్రెలక్క కన్నీటి పర్యంతమయ్యారు. దాడి తర్వాత బర్రెలక్కకు నియోజకవర్గం దాటి రాష్ట్రం, దేశం నలుమూల నుంచి మద్దతు పెరుగుతూ వచ్చింది. ఇందులో సామాన్య ప్రజలతో పాటు మేధావులు, సెలబ్రిటీ, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు కూడా ఉన్నారు. సెన్సేషన్‌గా మారిన బర్రెలక్కకు తాజాగా వివాదాస్పద దర్శకులు రాంగోపాల్ వర్మ సైతం అండగా నిలిచారు. సోషల్ మీడియా వేదికగా బర్రెలక్కను నేటి తరం మహాత్మా గాంధీతో పోల్చారు

మిగతా 2 లో




# సంగారెడ్డి కాంగ్రెస్ సభలో ఆసక్తికర దృశ్యాలు

జయభేరి, హైదరాబాద్ :

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాల్గొన్న సంగారెడ్డిలో ఎన్నికల సభలో ఆసక్తికర దృశ్యాలు కనిపించాయి. వేదికపై ఓ వృద్ధ మహిళ ఇందిరమ్మపై పాట పాడగా జగ్గారెడ్డి ఆ పాటకు అర్థాన్ని రాహుల్‌కు వివరించి చెప్పారు. రాహుల్ తన ప్రసంగం చివరలో జగ్గారెడ్డిని దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేశారు. భారత్ జోడో సమయంలో జగ్గారెడ్డి అద్భుతంగా పనిచేశారని అభినందించారు. భారీ మెజార్టీతో జగ్గారెడ్డిని గెలిపించాలని రాహుల్ పిలుపునిచ్చారు. రాహుల్ ప్రసంగం ముగిశాక జగ్గారెడ్డి ఆయనకు ఒక ఆసక్తికర విషయం చెప్పారు. రాహుల్ ప్రసంగించిన మైదానంలోనే గతంలో ఇందిరా గాంధీ ప్రసంగించారని చెప్పారు. కార్యక్రమం చివరలో రాహుల్ ప్రేమ మాత్రమే తనకు చాలని, ఇంకేమీ అక్కర్లేదని జగ్గారెడ్డి చెప్పారు. రాహుల్ ప్రసంగం ముగించి వెళ్తున్న క్రమంలో తన కుమార్తెను జగ్గారెడ్డి పరిచయం చేశారు. తన కుమార్తె కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తుందని తెలిపారు.

# డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు వద్దు

## ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించిన భోపాల్ అభ్యర్థులు




జయభేరి, మధ్యప్రదేశ్ :

మధ్యప్రదేశ్‌లో ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి, ఎన్నికల కమిషన్ EVM తప్పులు, అధికారులు తీరుపై, మద్యం, డబ్బు, ఇతరత్రాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఎన్నికల సంఘానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. అయితే తాజా ఎన్నికల కమిషన్‌కు వచ్చిన దరఖాస్తు హాట్ టాపిక్‌గా మారింది. భోపాల్‌లో ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3కి బదులుగా వేరే రోజు నిర్వహించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. డిసెంబరు 3న ఫలితాలు వస్తాయని, అయితే ఆ రోజు మాత్రం సంబరాలు జరుపుకునేందుకు అవకాశం ఇవ్వద్దని ఈసీని కోరారు. ఇది వేలాది మంది మరణించిన వారి ఆత్మకు బాధ కలుగుతుందని దరఖాస్తులో పేర్కొన్నారు. డిసెంబర్ 3 భోపాల్ గ్యాస్ ట్రాజెడీ జరిగిన రోజు. ఈ విషాదం 1984 డిసెంబర్ 3న జరిగింది. ఇందులో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుండగా, ఆ తర్వాత

మిగతా 2 లో

# ఎన్నికల బరిలోకి ఎన్ ఆర్ ఐలు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 26 :

ఎప్పటిలాగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరాంగణంలో ప్రవాస భారతీయులు పోటీ చేస్తున్నారు. మాతృభూమికి దూరంగా విదేశాల్లో ఉన్నా పుట్టిన గడ్డ కోసం పలు సేవాకార్యక్రమాలు చేస్తూ ఇక్కడి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన కొందరు ప్రవాస భారతీయులు ఈ సారి ఎన్నికల్లో నిలిచారు. తెలంగాణ ఎన్నికల్లో ప్రవాస భారతీయుల పోరు ఆసక్తికరంగా మారింది. తమ సొంత డబ్బుతో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్వస్థలాల్లో సేవాకార్యక్రమాలు చేసిన పలువురు అభ్యర్థులు ఈ సారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.వరంగల్ పూర్వ జిల్లా పాలకుర్తికి చెందిన ఝాన్సీరెడ్డి అమెరికా దేశంలో స్థిరపడ్డారు. పాలకుర్తికి చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుతో సన్నిహిత సంబంధాలున్న ఝాన్సీ రెడ్డి ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇటీవల అమెరికా దేశ పర్యటన సందర్భంగా ఝాన్సీరెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయం

భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని ఓడించడం కోసం మీరందరూ నడుబిగించాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానన్నారు.. మీకు ఎవరికైనా వచ్చాయా అని ప్రజలను అడిగారు రేవంత్ రెడ్డి. మీకు ఎవరికీ ఇళ్లు కట్టివ్వని కేసీఆర్‌కు నేను డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంచి సంక్షేమంతో పాటూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు, వృద్ధులు, వికలాంగులకు అండగా ఉంటామన్నారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, తెలుగుదేశం పార్టీ తమ్ముళ్ళను కోరారు.

## బర్రెలక్క శిరీషను గాంధీతో పోలుస్తూ సపోర్ట్

రాంగోపాల్ వర్మ. అన్యాయానికి వ్యతిరేకంగా గాంధీజీ మొదలుపెట్టిన సత్యాగ్రహ ఉద్యమాన్ని, బర్రెలక్క ఉద్యమం రెండు ఒకేలా ఉన్నాయని ఆర్జీవీ ట్వీట్ చేశారు. RGV నే కాదు సినిమా ఇండస్ట్రీలో ఉన్న ఇతరులు కూడా మద్దతు తెలుపుతున్నారు. తెలంగాణ ఎన్నికల్లో కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కను గెలిపించి భారత రాజ్యాంగానికి వన్నె తేవాలని సీబీఐ మాజీ డైరక్టర్ జేడీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను పక్కకు తప్పించి, బర్రెలక్కకు మద్దతుగా నిలవాలన్నారు. మంగళగిరిలో వి.జె.కాలేజీలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజలకు చేసిన హెచ్చరికలను ప్రస్తావించారు. ప్రజాస్వామ్యంలో కుటుంబ పాలన, వ్యక్తి పూజలు రాచరికానికి దారితీస్తాయని తెలిపారు. మనకోసం మనం రాసుకున్న రాజ్యాన్ని పరిరక్షించాలంటే, ఎన్నికల్లో డబ్బున్న వారికి కాదు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సామాన్య యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందుకే తాను కొల్లాపూర్ బర్రెలక్క కోసం ప్రచారం చేశానని తెలిపారు. ఎన్నికలు సమీపించిన దృష్ట్యా ఇప్పటికైనా ప్రధాన పార్టీలు తమ కార్యకర్తలతో బర్రెలక్క విజయానికి కృషి చేయాలని జేడీ పిలుపునిచ్చారు.

అన్ని వర్గాలు బర్రెలక్క శిరీష వెన్నంటి నిలుస్తున్నాయి. ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆమె కోసం మద్దతు ప్రకటిస్తున్నారు. నిరుద్యోగులకు ప్రతినిధిగా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో నిల్చున్న ఆమెకు తాజాగా తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సీనియర్ ఆర్టిస్ట్ సీవీఎల్ నరసింహారావు ఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు. 'మా రక్ష' బర్రెలక్కకు బేషరతుగా మద్దతు ప్రకటిస్తోందని ఆ పోస్టులో ఆయన పేర్కొన్నారు. సెలబ్రిటీలతో పాటు ఎన్నారైల నుంచి కూడా బర్రెలక్కకు మద్దతు లభిస్తుంది.

## డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు వద్దు

భోపాల్‌లో సంబర వాతావరణం లేకుండా అడ్డుకోవాలని సూచించారు. భోపాల్ గ్యాస్ దుర్ఘటనపై ఇక్కడి అభ్యర్థులు ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. భోపాల్ నార్త్ నుండి స్వతంత్ర అభ్యర్థి అతావుల్లా ఇక్బాల్, ఆజాద్ సమాజ్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ నార్వేర్, ఆజాద్ సమాజ్ పార్టీ అభ్యర్థి నరేలా షామా తన్వీర్, ఆజాద్ సమాజ్ పార్టీ భోపాల్ సెంట్రల్ నుండి అభ్యర్థి షంసుల్ హసన్‌కు మద్దతుగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబరు 3న జరగనున్న ఓట్ల లెక్కింపును మరేదో రోజు నిర్వహించాలని ఈ దరఖాస్తులో పేర్కొన్నారు. భోపాల్‌లో డిసెంబర్ 3, 1984న గ్యాస్ విషాదం జరిగిందని భోపాల్ జిల్లాకు చెందిన నలుగురు అభ్యర్థులు ఎన్నికల కమిషన్‌కు తమ దరఖాస్తులో తెలిపారు. ఈ దుర్ఘటనలో వేలాది మంది చనిపోయారు. ఇప్పుడు ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న మాత్రమే, గెలిచిన అభ్యర్థులు సంబరాలు చేసుకుంటారు, బ్యాండ్ మేళాలు వాయిస్తారు. ఇది మరణించిన వారి ఆత్మకు బాధ కలిగిస్తుంది. అందుకే భోపాల్‌లో ఓట్ల లెక్కింపును వేరే రోజు నిర్వహించాలని కోరుతున్నారు.

## ఎన్నికల బరిలోకి ఎన్ ఆర్ ఐలు

ఝాన్సీరెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయించాలని అనుకున్నా, అమెరికా పౌరసత్వ సమస్య రావడంతో ఆమె బదులు కోడలైన యశస్వినిరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా పాలకుర్తి బరిలోకి దించారు.పాలకుర్తి నుంచి పోటీ చేస్తున్న యశస్వినిరెడ్డి హైదరాబాద్ నగరంలో బీటెక్ చదివి, పెళ్లి అనంతరం ఝాన్సీరెడ్డి కోడలిగా అమెరికా వెళ్లారు. పాలకుర్తిలో పలు సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకున్న ఝాన్సీరెడ్డి తన కోడలిని పోటీలోకి దించారు. అత్యంత పిన్న వయస్కురాలైన యశస్వినిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇటీవల రేవంత్ రెడ్డి సైతం పాలకుర్తిలో ప్రచారం చేశారు. మరోవైపు కేటీఆర్ తన క్లాస్ మేట్ అయిన భూక్య జాన్సన్ నాయక్ ను ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బరిలోకి దించారు.గతంలో కేటీఆర్ అమెరికా దేశ పర్యటనకు వెళ్లినపుడు హైదరాబాద్ నగరంలోని నిజాం కళాశాలలో తనతో కలిసి చదువుకున్న జాన్సన్ నాయక్ స్వాగతం పలికి తన కారులో తీసుకువెళ్లారు. అమెరికా దేశంలో కంపెనీ నడుపుతున్న జాన్సన్ నాయక్ ను రాజకీయాల్లోకి రమ్మని కేటీఆర్ ఆహ్వానించారు. దీంతో జాన్సన్ వచ్చి ఖానాపూర్ సెగ్మెంటు నుంచి పోటీ చేస్తున్నారు. తన ప్రియమిత్రుడి గురించి కేటీఆర్ ఇటీవల ఓ వీడియోను కూడా విడుదల చేశారు. ఎన్నికల్లో తన ప్రియ మిత్రుడిని ఎలాగైనా గెలిపించుకోవాలనే లక్ష్యంతో కేటీఆర్ ఖానాపూర్ లో ఎన్నికల ప్రచారం సైతం చేశారు. జర్మనీ దేశంలో స్థిరపడిన చెన్నమనేని రమేశ్ ప్రస్థుతం వేములవాడ ఎమ్మెల్యే. పౌరసత్వం సమస్య కారణంగా ఆయనకు ఈసారి టికెట్టు దక్కలేదు. దీంతో ఎన్నారై అయిన రమేశ్ ను తెలంగాణ సలహాదారుడిగా కేసీఆర్ నియమించారు. హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న శానంపూడి సైదిరెడ్డి గతంలో విదేశాల్లో పనిచేస్తూ స్వదేశానికి వచ్చి రాజకీయ రంగప్రవేశం చేశారు.మరో వైపు ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ విదేశాల నుంచి వచ్చి నిజామాబాద్ ఎంపీగా గెలిచారు.గతంలో ఎన్నారై ఆత్మచరణ్ రెడ్డి నిజామాబాద్ ఎంపీగా పనిచేశారు. గతంలో డాక్టర్ జె గీతారెడ్డి కూడా విదేశాల నుంచి వచ్చి తెలంగాణలో నాలుగు దశాబ్దాల పాటు రాజకీయాల్లో పనిచేసి ఇటీవల ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు.మొత్తం మీద తెలంగాణలో మొదటి నుంచి పలువురు ఎన్నారైలు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ సారి ఎన్నికల బరిలోకి దిగిన ప్రవాస భారతీయులు విజయం సాధిస్తారా లేదా అనేది ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.


## హైదరాబాద్ ప్రధాన ప్రాంతాలలో ఇలా..

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో జెట్ స్పీడ్ లో దూసుకెళ్తోంది. గడచిన మూడు నాలుగేళ్ల కాలంలో ఊహించిన దాని కంటే వేగంగా వృద్ధి చెందింది. కేవలం స్థలాలు, కమర్షియల్ బిల్డింగులకు మాత్రమేకాక ఇళ్ల కొనుగోళ్లు కూడా చాలా పెరిగాయి. 2020 అక్టోబర్ చివరి నుంచి 2023 అక్టోబర్ చివరి వరకూ అంటే మూడేళ్ల కాలంలో హైదరాబాద్ లోని కీలక ప్రాంతాల్లో నివాస గృహాల సగటు ధరల్లో గణనీయమైన పెరుగుదలను గుర్తించినట్లు అనరాక్ తన తాజా రీసెర్చ్ డేటాలో వెల్లడించింది. హౌసింగ్ కు పెరిగిన ఈ డిమాండ్‌తో మొత్తం నగర రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. హైదరాబాద్ లోని ముఖ్య ప్రాంతమైన గచ్చిబౌలిలో 2020 అక్టోబరు నుంచి 2023 అక్టోబరు మధ్య సగటు నివాస ధరలలో 33 శాతం పెరుగుదలను చూసింది. ఇది నగరంలోని అత్యధిక పెరుగదలను సాధించిన ప్రాంతంగా రికార్డు నెలకొల్పింది. ఈ ప్రాంతంలో ఇప్పుడు ఒక చదరపు అడుగు సగటు ధర రూ. 6,355గా ఉంది. ఇదే ప్రాంతంలో 202లో ఒక ఎస్ఎఫ్టీ రూ. 4,790గా ఉంది. దీని తర్వాత కొండాపూర్‌లో 31 శాతం పెరుగుదల కనిపించింది. ఇక్కట సగటు ధరలు ఎస్ఎఫ్టీకి రూ. 4,650 నుంచి 6,090కి పెరిగాయి. అలాగే మియాపూర్ లో కూడా 28శాతం వృద్ధి నమోదైంది. 2020లో చదరపు అడుగు రూ. 4,250 ఉండగా.. ఈ ఏడాది అది రూ. 5,420కి చేరుకుంది. అనరాక్ గ్రూప్ రీజినల్ డైరెక్టర్ అండ్ రీసెర్చ్ హెడ్ ప్రశాంత్ ఠాకూర్ మాట్లాడుతూ, 2020 అనేది ధరల స్తబ్దత సంవత్సరంగా పేర్కొన్నారు. చాలా మంది డెవలపర్లు ఆ ఏడాదినని మర్చిపోవడానికి ఇష్టపడతారని చెప్పారు.

# గజ్వేల్ గ"మ్మత్తు" రాజకీయం

## మబ్బుల్లో నీళ్లను చూసి కుండ వలకబోసుకుంటారా..?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు గజ్వేల్ అంటే ఎవరికి తెలిసేది కాదు. చాలామంది మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో ఉన్న గద్వాల గా పొరబడేవారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక్కడినుండే మరోసారి గెలిచి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధంగా ఉన్న గజ్వేల్ నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన రాజకీయ పరిణామాలు పూర్వాపరాలు మీకు తెలిపే ప్రయత్నం 'జయభేరి' చేస్తుంది...



✍ జయభేరి, హైదరాబాద్ :

**గజ్వేల్ కి మొదటిసారి మంత్రివర్గంలో చోటు..**

ఇక 1989లో అప్పటి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (RPI) నాయకురాలు జేఈశ్వరీబాయి కూతురు విద్యావంతురాలు డాక్టర్ జె.గీతారెడ్డి మొట్టమొదటిసారి గజ్వేల్ బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలిచారు.అప్పటిదాకా సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న బి.సంజీవరావు తెలుగుదేశం పార్టీ తరపున నిలబడ్డారు.ఈ పోటీలో కేవలం 3,358 ఓట్లతో గీతారెడ్డి గారు గెలిచారు. అప్పుడు మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడింది. అందులో గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన గీతారెడ్డికి గజ్వేల్ నియోజకవర్గం నుండి మొట్టమొదటిసారి మంత్రి పదవి లభించింది. ఆ తర్వాత వరుసగా నేదురు మల్లి జనార్దన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇలా ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం జరిగింది. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గీతారెడ్డి కి మంత్రి పదవి దక్కలేదు ఆ తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో గీతారెడ్డి గారు మంత్రివర్గంలో మళ్లీ కొనసాగారు. ఆ తర్వాత 1994 లో జరిగిన ఎన్నికలలో అప్పటివరకు సిద్దిపేట ఎంపీగా పనిచేసిన జి .విజయ రామారావు తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థిగా నిలిపింది.ఆయనకు సమీప ప్రత్యర్థిగా నిలిచిన గీతారెడ్డి ఓడి పోయారు.ఆ తర్వాత 1999 లో మళ్లీ తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థిని మార్చి అంతకు ముందటి ఎమ్మెల్యేగా పనిచేసిన బి సంజీవరావు ను తన అభ్యర్థిగా ఎంపిక చేసింది. అప్పుడు కూడా గీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడి పోయారు. 1994, 1999 ఈ రెండు ఎన్నికల్లో గజ్వేల్ ఎమ్మెల్యేలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారు. రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే కొనసాగింది. ఇక 2004లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.అప్పుడు గజ్వేల్ ఎమ్మెల్యేగా అప్పటి తెలుగుదేశం పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే సంజీవరావు పై కాంగ్రెస్ అభ్యర్థి గీతారెడ్డి గెలిచారు. అప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికై ఆయన మంత్రివర్గంలో గీతారెడ్డి కి మళ్ళీ మంత్రి పదవి లభించింది.

**తెలంగాణ వచ్చాక..**

**గజ్వేల్ నుంచి తెలంగాణ**

**తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్**

2014 కు వచ్చేసరికి రాష్ట్ర రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన జరిగి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి.తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత జరిగిన మొట్టమొదటి ఎన్నికలలో అప్పటిదాకా సిద్దిపేట నియోజకవర్గంలో ఆరుసార్లు గెలిచి తెలంగాణ ఉద్యమంలో ఒకసారి కరీంనగర్ మరొకసారి మహబూబ్ నగర్ ఎంపీగా గెలిచిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు టిఆర్ఎస్ పార్టీ నుండి గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసారి పోటీ చేశారు. ఆ పోటీలో అప్పటి కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి తో6 పాటు ఓడిపోయిన వంటేరు ప్రతాపరెడ్డి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేశారు. ఈ త్రిముఖ పోటీలో శత్రువు శత్రువు మిత్రుడు అన్నట్టు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వంటేరు ప్రతాపరెడ్డిని ఓడించడానికి అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి కెసిఆర్ కి పరోక్షంగా మద్దతు ఇచ్చారని ఒక పుకారు ఉంది. ఏదేమైనా ముగ్గురి కొట్లాటలో త్రిముఖ పోటీలో కేసీఆర్ సుమారు 26 వేల ఓట్లతో గెలవగలిగారు.కానీ ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ టిడిపి ఓట్లు కలిస్తే కెసిఆర్ కి వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువే ఉన్నాయి. ఆ ఎన్నికల తర్వాత అప్పటిదాకా కాంగ్రెస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తూముకుంట నరసారెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. ఆ ఎన్నికల్లో తనకు చేసిన సహాయానికి ప్రతిఫలంగా కెసిఆర్ నర్సారెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి సత్కరించారు.

**కెసిఆర్ సుడిగాలి పర్యటనలు..**

ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే కేసీఆర్ మొత్తం 119 మంది ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీకి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా అందరికంటే ముందే ప్రకటించారు. కెసిఆర్ ఇప్పటికే సుమారు 90 ఎన్నికల బహిరంగ సభలలో మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థుల లిస్టులో గజ్వేల్ తో పాటు కామారెడ్డి నియోజకవర్గంలో కూడా కెసిఆర్ పోటీ చేస్తారని రెండు చోట్ల ప్రకటించారు.ఈటెల రాజేందర్ అప్పుడప్పుడు గజ్వేల్ లో కెసిఆర్ కు వ్యతిరేకంగా పోటీ చేస్తానని ప్రకటనలు ఇచ్చినా అది నిజమవుతుందని ఎవరు పెద్దగా అనుకోలేదు. కానీ బిజెపి ఈటెల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ నియోజకవర్గంలో కూడా సీటు కేటాయించడంతో ప్రస్తుతం ద్విముఖ పోటీ కాస్త త్రిముఖ పోటీగా మారింది. ప్రస్తుతం ఎన్నికల బరిలో చిన్నాచితక పార్టీలు అట్లాగే ఇండిపెండెంట్ లు కలిపి 44 మంది పోటీలో ఉన్నా కూడా ప్రధాన పోటీ బి ఆర్ ఎస్ కెసిఆర్, బిజెపి ఈటెల రాజేందర్ మధ్యనే ఉంటుందని గజ్వేల్ ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపి గెలవడం ఇష్టం ఉండదు.కనుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూముకుంట నరసారెడ్డి పరోక్షంగా కేసీఆర్ విజయానికి కృషి చేస్తారని 2014 సీన్ మళ్లీ రిపీట్ అవుతుందని గజ్వేల్ ప్రజలు అనుకుంటున్నారు.అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఓట్లు కెసిఆర్ కి పడతాయా అనేది కూడా ఆలోచించాల్సిన అంశము. అలాగే గజ్వేల్ లో పెద్దగా పార్టీ సంస్థాగత బలం లేకుండా ఉన్న బిజెపి నుంచి ఈటల రాజేంద్ర తన వ్యక్తిగత పలుకుబడితో కేసీఆర్ మీద గెలుస్తారా అన్నది కూడా అనుమానమే.కానీ ఆయన అటు టిఆర్ఎస్ అసంతృప్తి నాయకులతో కలసి కాంగ్రెస్ పార్టీ లీడర్లతో ఇటు పక్కన బిజెపి నాయకులతో కలిసి తిరుగుతూ కేసీఆర్ మీద వ్యక్తిగత కక్ష తీర్చుకోవడానికి గజ్వేల్ నియోజకవర్గం లో గెలవడానికి నియోజకవర్గమంతా సుడిగాలి పర్యటన చేస్తూ తన గెలుపు కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

**నాయకులు వాళ్లే పార్టీలే వేరు..**

గజ్వేల్ నియోజకవర్గం లో అభ్యర్థులుగా కనపడుతున్న నాయకులు వాళ్లే.పార్టీలు మారి ఇప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అనే అనుమానాన్ని కలిగిస్తున్నారు. "తమ తమ నెలవులు తప్పిన తమ మిత్రులు శత్రువులు "గా మారుతారన్న సుమతి శతక కారుడి పద్యాన్ని వీరు గుర్తు చేస్తున్నారు. ఉద్యమ సమయం నుండి కెసిఆర్ తో నడిచిన ఈటల రాజేందర్ ప్రస్తుతం ఆయనకు వ్యతిరేకంగా బిజెపి నుంచి పోటీ చేస్తున్నారు.అలాగే ఒకసారి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి మళ్ళీ టిఆర్ఎస్ లో చేరి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన తూముకుంట నర్సారెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఒకనాడు కెసిఆర్ తో రెండుసార్లు ఢీ అంటే ఢీ అని పోటీపడి ఒకసారి టిడిపి నుండి మరొకసారి కాంగ్రెస్ నుంచి పోటీ చేసి కెసిఆర్ కి సమీప ప్రత్యర్థిగా నిలిచి ఓటమిపాలైన వంటేరు ప్రతాపరెడ్డి ప్రస్తుతం కెసిఆర్ శిబిరంలో అన్నీ తానై తానే అన్నయ్ న విధంగా కెసిఆర్ కి అండగా నిలుస్తున్నారు. మొదటిది కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేయడం అవసరమా అన్నది మొదటి ప్రశ్న.గజ్వేల్ తో పాటు కామారెడ్డి నియోజకవర్గంలో రెండు చోట్ల కేసీఆర్ కేసీఆర్ గెలిస్తే ఆయన ఏ సీటును ఉంచుకుంటారు అన్నది రెండో ప్రశ్న. గజ్వేల్ లో ఉంటారా లేక కామారెడ్డి ఉంచుకుంటారా అనే ప్రశ్న ఉదయిస్తుంది.అక్కడ గెలుస్తారని ఇక్కడ ఇక్కడ గెలుస్తారని అక్కడ ప్రజలు కేసీఆర్ ని ఎక్కడో ఒక చోట గెలిపిస్తే సరిపోతుందని నిర్ణయం తీసుకుంటే అనుకోని పరిణామాలు సంభవిస్తాయా అనేది కూడా మరొక ప్రశ్న. అప్పుడు కెసిఆర్ రెంటా చెడ్డ రేవడిగా మారుతారా అనేది కూడా మరో ప్రశ్న.

**ఎన్నికల్లో ఎన్నెన్ని చిత్రాలో..**

ప్రస్తుతం 2023లో జరుగుతున్న ఎన్నికల్లో మరిన్ని చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా 2018లో కేసీఆర్ కు సమీప ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన వంటేరు ప్రతాపరెడ్డి ఆ తర్వాత పరిణామాల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీలో చేరి రెండుసార్లు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవులు పొందారు. ఆనాడు 2018 వరకు కెసిఆర్ కు మద్దతు ఇచ్చిన తూముకుంట నర్సారెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ప్రస్తుతం 2023 ఎన్నికల్లో తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ పై పోటీ చేస్తున్నారు. 2018 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కెసిఆర్ పై పోటీ చేసిన వంటేరు ప్రతాపరెడ్డి ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ లో ఉండి కెసిఆర్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ దశలో మళ్లీ కెసిఆర్ ఎన్నిక నల్లేరు మీద నడికే అనుకున్న తరుణంలో ఈటెల రాజేందర్ రూపంలో మరొక విపత్తు వచ్చి పడింది.

**వారు వీరయ్యారు-వీరు వారయ్యారు..**

ఇక 2018 ఎన్నికలకు వచ్చేసరికి అప్పటిదాకా కెసిఆర్ తో పోటీపడ్డ ఆయా పార్టీల లో ఉన్న నాయకుల పార్టీలు తారుమారయ్యాయి. కేసీఆర్ మాత్రం టిఆర్ఎస్ పార్టీ నుంచి రెండవసారి పోటీ చేయగా అంతకు ముందు 2014లో కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా పోటీ చేసిన తూముకుంట నర్సారెడ్డి టిఆర్ఎస్ పార్టీలో ఉండి కెసిఆర్ కు మద్దతు ఇచ్చారు. ఆ ఎన్నికలలో ఆయన పోటీ చేయలేదు. ఇక అప్పటిదాకా తెలుగుదేశం పార్టీలో ఉన్న వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థిగా కేసీఆర్ పై పోటీ చేసి సుమారు 67 వేల ఓట్లు పైగా కేసీఆర్ కి వ్యతిరేకంగా తెచ్చుకున్నారు. వంటేరు ప్రతాపరెడ్డి కెసిఆర్ కి సమీప ప్రత్యర్థిగా ధీటుగా ఎదిరించి చివరికి ఓటమిపాలైనా కూడా కెసిఆర్ కి ఆ ఎన్నికలలో ఒకరకంగా చెమటలు పుట్టించినంత పని చేశారు.

**రెండు చోట్ల పోటీ చేస్తే.. చరిత్రలో ఏం జరిగింది..?**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు చోట్ల పోటీ చేసిన వ్యక్తుల ఫలితాల గురించి గజ్వేల్ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గం మహామహులను ఓడించింది .సామాన్యులను గెలిపించింది. అలాగే దేశవ్యాప్తంగా రాష్ట్రంలో కూడా ఇందిరాగాంధీ,ఎన్టీ రామారావు, ప్రస్తుతం రాహుల్ గాంధీ మొన్నటికి మొన్న ప్రజారాజ్యం చిరంజీవి కూడా రెండు చోట్ల పోటీ చేసినప్పుడు ఒకచోట ఓడిపోయిన సందర్భాలు మనకు కనపడతాయి. ఇంకొక ఉదాహరణ మనకు కనపడుతుంది. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరపున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు చోట్ల పోటీ చేస్తే రెండు చోట్ల ప్రజలు ఓడించారు. అక్కడ గెలుస్తారని ఇక్కడ,ఇక్కడ గెలుస్తారని అక్కడ రెండు చోట్ల ఓడించారు.ఉప ఎన్నికలు రాకూడదని ఒక ఆలోచనతో అలాంటి తీర్పును కూడా ప్రజలు ఇస్తారు. ఇలాంటి ఉదాహరణలు కూడా మనకు చాలా కనిపిస్తాయి. ఎందుకంటే ఆయన తన సొంత నియోజకవర్గం హుజురాబాద్ తో పాటు గజ్వేల్ లో కూడా పోటీ చేస్తున్నారు. మరి రెండు చోట్ల గెలిస్తే ఏ నియోజకవర్గం ఉంచుకుంటారు మరి ఏది విడిచిపెడతారు అన్నది కూడా ఒక ప్రశ్న. ఇది అంతా కాదు గజ్వేల్ లో మేము ప్రస్తుత ముఖ్యమంత్రి మూడవ సారి హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థిని ఎలా వదులుకుంటామని గజ్వేల్ ప్రజల ఆలోచిస్తే గజ్వేల్ లో ఈటల రాజేందర్ ని ఓడిస్తారు. హుజురాబాద్ లో గెలిపిస్తారు. ఈ ఉదాహరణ కామారెడ్డికి కూడా వర్తిస్తుంది కామారెడ్డిలో మరో రాజకీయ దిగ్గజం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి కెసిఆర్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ తో పాటు కామారెడ్డిలో కేసీఆర్ పై పోటీ పడుతున్నారు. కెసిఆర్, ఈటెల రాజేందర్,రేవంత్ రెడ్డి ఈ ముగ్గురు కూడా రెండు చోట్ల పోటీ చేస్తుండడం వల్ల ప్రజలు వారిని ఎక్కడ గెలిపిస్తారు, ఎక్కడ ఓడిస్తారు అనే ప్రశ్న కూడా వస్తుంది. ఈ ప్రశ్నలకు కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను గజ్వేల్ నియోజకవర్గానికి సమీపంలోని ఒక ఫంక్షన్ హాల్ లో పిలిపించుకొని సమావేశం పెట్టి నేను ఇక్కడ కాకుండా ఎక్కడికి పోతాను గజ్వేల్ నియోజకవర్గం విడిచిపెట్టను అని హామీ ఇవ్వాల్సి వచ్చింది. సరిగ్గా ఇదే పరిస్థితి ఈటల రాజేందర్ కు రేవంత్ రెడ్డి కి కూడా ఉంటుంది. ఇలా ఒకరి మీద ఒకరు వ్యక్తిగత రాజకీయ కక్షలతో ఎదురెదురుగా ఎన్నికలలో నిలబడితే ఎవరు లాభపడతారు ఎవరు నష్టపోతారు అన్నది ఆయా నియోజకవర్గాల ప్రజల విజ్ఞతపై ఆధారపడి ఉంటుంది.

**మబ్బుల్లో నీళ్లను చూసి**

**కుండ లో నీళ్లు వలక బోసుకుంటారా?.**


గజ్వేల్ ప్రజలు చాలా విజ్ఞులు. తెలంగాణ పోరాట ప్రజా ఉద్యమకారుడుగా ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండుసార్లు గజ్వేల్ నుంచి గెలిచిన కేసీఆర్ గజ్వేల్ ప్రజలు వదులుకుంటారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. అలాగే "మబ్బుల్లో నీళ్లను చూసి తమ అభివృద్ధి అనే ముంత లోని నీళ్లను గజ్వేల్ ప్రజలు ఓటర్లు పారబోసుకుంటారా" అనేది కూడా ఆలోచించాల్సిన విషయం.ఈ నేపధ్యంలో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి గెలిచి అటు ఎమ్మెల్యేగా ఇటు ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ కొడతా రా? గజ్వేల్ నియోజకవర్గ సెంటిమెంటును నిజం చేస్తారా?. అన్న ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే డిసెంబర్ 3 న తెలంగాణ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యేదాకా ఆగాల్సిందే.



...✍ బండారు రామ్మోహనరావు
సీనియర్ రాజకీయ విశ్లేషకులు,
ప్రముఖ న్యాయవాది. ✆ 98660 74027

ప్రభాత
jayabheridaily.com
# జయభేరి





- బండారి లక్ష్మారెడ్డి.. ఈ పేరు ఉప్పల్ నియోజకవర్గం లో తెలియని వారు వుండరు.
- BLR అంటే బ్రాండ్.. ఆపద వచ్చింది అంటే గుర్తుకు వచ్చే పేరు BLR..
- ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతోనే 2014 వ సంవత్సరంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. కుల మత రాజకీయాలకతీతంగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే దృక్పథంతోని ట్రస్ట్ ముందుకు సాగుతుందని, ట్రస్ట్ యొక్క లక్ష్యం...
- విద్య, వైద్యం, క్రీడలు, పేద విద్యార్థుల పిల్లల చదువుల కొరకు ఫీజులు, నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉండటమే ట్రస్ట్ యొక్క లక్ష్యం
- నిత్యం ప్రజల్లో ఉంటూ..

సేవలతో ఆదుకుంటూ..

- ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవ మార్గాన్ని ఎంచుకునేవారు కొద్దిమంది ఉంటారు.. వ్యాపారమో, ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని బాగా చూసుకోవాలని, ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలని కోరుకునే వారే ఎక్కువ ప్రజాసేవకే అంకితమై పనిచేసేవారు అతి కొద్ది మంది మాత్రమే.... బండారి లక్ష్మారెడ్డి
- బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి ట్రస్టు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అనేక సేవలు అందిస్తూ ముందుకు సాగుతు., నిత్యం ప్రజల్లోనే ఉంటూ....
- అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అనేకమంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుకొచ్చి అనేక కార్పొరేట్ ఆసుపత్రులలో వారికి వైద్యం అందేలా కావలసిన చర్యలను చేపడుతూ ప్రత్యేకంగా, మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తూ పరీక్షలు, వైద్యుల ఫీజులు, మందులకు అయిన ఖర్చులను ట్రస్ట్ ద్వారా ద్వారా చెల్లిస్తారు.

అందరి మనోభావాలను గౌరవిస్తూ, అన్ని మతాల పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, రకరకాల ఉత్సవాలకు కావలసిన సౌకర్యాలు, దుస్తులు, కానుకలను అందజేస్తూ ప్రత్యేకంగా నిలుస్తుంది.

### అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటు...

దళిత సంఘాల నేతలకు, వారి కుటుంబాల్లో వెలుగులు

# జననేత కి జన్మదిన శుభాకాంక్షలు

### పేదింటి విద్య కుసుమాలకు బిఎల్ఆర్ ట్రస్ట్ బాసట

ఉప్పల్ నియోజకవర్గంలోని ఏ డివిజన్ పరిధిలోని విద్యార్థులపై కాకుండా దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అభ్యున్నతికి బివిఎల్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు అందిస్తుంది. పేద విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించడం, వసతి, ఫీజులు చెల్లించడం వంటి సమస్యలను తెలుసుకోవటం.. బండారి వి లక్ష్మారెడ్డి పేద విద్యార్థులకు ఫీజులు, నివాస సౌకర్యాలు కల్పిస్తూ, అవసరమైన సలహాలు సూచనలు ఇస్తూ ఆర్థికంగా తోడ్పాటున అందిస్తుంది. విద్యార్థులకు, క్రీడాకారులకు,నిరుద్యోగులకు, ఆపద లో ఉన్న పేద ప్రజలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, పేద ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక సహాయం, దివ్యాంగులకు అండగా నిలవడం, ప్రతి వేసవికాలంలో దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయటం,కుల, మతాలకు అతీతంగా బివిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక సేవలలో కూడా ముందుంటూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించే బాంధవుడు బండారి లక్ష్మారెడ్డి... సర్వమత సమానత్వం ఆయన అభిమతం.

### దళిత సంఘాలకు అండగా...

ఉప్పల్ నియోజకవర్గంలో బిఎల్ఆర్ ట్రస్టు చారిటబుల్ ద్వారా కులమతలకే కాదు రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తూ, నింపుతూ, ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఇటీవల హెచ్ బి కాలనీలోని కైలాసగిరి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నేతలు నిర్ణయించారు. అందుకు సహకరించాలని బిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డిని కోరగా, విగ్రహాలను ఇప్పించడంతోపాటు, కావలసిన ఇతర సహాయ సహకారాలను ఆయన అందజేసి, విగ్రహాల ఆవిష్కరణోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ,బండారి లక్ష్మారెడ్డి, పలువురు దళిత నేతలు ఘనంగా ఆవిష్కరించారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో... బహుజన నాయకుడు తెలంగాణలో పరాయి రాజుల పాలనపై దండెత్తాడు. జమీందారులు, తాబేదారులు, భూస్వాములు చేసే దురాగతాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు... ఆయన స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాప్రా సర్కిల్ హెచ్ బీ కాలనీలో డివిజన్ పరిధిలోని గౌడ సంఘం నేతలు పాపన్న విగ్రహం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి, బండారి లక్ష్మారెడ్డి ని కలవగా వెంటనే స్పందించి పాపన్న విగ్రహాన్ని తయారు చేయించి అందజేశారు. ఇటీవల హెచ్ బి కాలనీ ఫేజ్ 1లోని ఎన్టీఆర్ చౌరస్తాలో పాపన్న విగ్రహావిష్కరణను కోలాహలంగా నిర్వహించారు.

### మహిళా సాదికారత కు బిఎల్ఆర్ పెద్ద పీట

ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీల కు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుంది. వారిని అన్ని రంగాల్లో నిపుణులు గా తీర్చిదిస్తుంది. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, సంచుల తయారీ, ఉపాధి కోర్సుల్లో బివిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ను ఇస్తూ ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తుంది. కుటీర పరిశ్రమలు పెట్టుకునేలా ప్రోత్సహిస్తూ.. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం కమ్యూనిటీ హాల్ లో మహిళలకు పలు ఉపాధి కోర్సులో శిక్షణ ఇస్తూ, ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో మహిళలకు బండారి లక్ష్మారెడ్డి పలు రకాల ప్రోత్సాహకాలు అందజేస్తారు.

### మహిళల కోలాటం బృందానికి అండగా

హెచ్ బీ కాలనీలోని మహిళా కోలాటం బృందానికి 50 మంది సభ్యులు కలిగిన ప్రత్యేక స్థానం ఉంది. పండుగలు ఉత్సవాల సమయంలో రాష్ట్రంలోని నలు మూలలా తిరుగుతూ కోలాటం నిర్వహిస్తుంటారు. ఈ బృందానికి కోలాటం నిర్వహణ కోసం ఇటీవల బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆడియో ఎక్విప్ మెంట్ ను సమకూర్చారు.

### ఆ పన్నులను ఆదుకుంటూ

హెచ్ బీ కాలనీ డివిజన్ ఇందిరా నగర్ కు చెందిన బాలకృష్ణ, లావణ్య లది నిరుపేద రజక కుటుంబం వృత్తిని కొత్త శీతల యంత్రాన్ని (ఫ్రిజ్) ను ఏర్పాటు చేసి అందజేశారు. నవోదయ నగర్ కు చెందిన గంధం సత్యనారాయణ, స్వర్ణలత దంపతులది నిరుపేద కుటుంబం వారి కూతురు సంగీత వివాహం నిశ్చయమై, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుమార్తె వివాహానికి బివిఎల్ఆర్ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. నవోదయ నగర్ కాలనీకే చెందిన మరో పేద కుటుంబం భూపతి నరసింహులు, లక్ష్మీ దంపతుల కుమార్తె రేణుక వివాహానికి కూడా తోడ్పాటును అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల పరిధిలో అనుకోకుండా ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన ఎంతోమంది పేద కుటుంబాలకు మానవత్వంతో దహన సంస్కారాలకు 10 వేల రూపాయల ను ఆర్థిక సహాయం అందజేసి వారికి అండగా నిలుస్తాడు. ఇవన్నీ చూసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించారు. పాదయాత్ర తో దూసుకు పోతున్న BLR గారిని ప్రజలు ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బ్రమ్మరథం పడుతున్నారు.

...ఆలేటి రమేశ్
పీఏ టూ బండారి లక్ష్మారెడ్డి



## ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోసమే..

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం కుషాయిగూడలో రజక సంఘంతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసి మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి సమావేశమయ్యారు. అనంతరం తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా నాయకులుగా పేరు తెచ్చుకున్నవారు ఎప్పటికీ వారి గుండెల్లో నిలిచే ఉంటారని, ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోసమే తపిస్తూ ఉండే నాయకులు ప్రస్తుత కాలంలో అరుదుగా కనిపిస్తూ ఉంటారని, ఈ కోవకి చెందిన నాయకుడే బండారి లక్ష్మారెడ్డి అని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ఎప్పటికప్పుడు వారి బాగోగులు చూసుకుంటూ పలు సేవా కార్యక్రమాలతో సాగిపోతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి నియోజకవర్గంలోని అన్ని వర్గాలనుండి సంపూర్ణ మద్దతు, ప్రజల ఆదరణ లభిస్తోందని తెలిపారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కులవృత్తుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రజకులకు భరోసా లభించిందని, దోభీఘాట్లకు అందిస్తున్న 250 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ద్వారా ఇప్పటికే లక్షలమంది రజకవృత్తిదారులు లబ్ధి పొందతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల్లో లాండ్రీ కాంట్రాక్టును పూర్తిగా రజకులకే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని రజక సంఘం నేతలు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చల్ల వెంకటేష్, చల్ల వీరేశం, యూత్ ప్రెసిడెంట్ వీరేందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.





## మోడల్ ఈవిఎం తో హస్తం గుర్తు ప్రచారం నిర్వహించిన వంగేటి ప్రభాకర్ రెడ్డి

- బుద్ధనగర్ లో సమరోత్సాహంతో హస్తం ముందుకు
- ప్రజా మద్దతు కాంగ్రెస్ కే
- ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శేరి సవితారెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బుద్ధనగర్ 22వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ హస్తం గుర్తుకు మద్దతుగా మోడల్ ఈ వి ఎం తో ఓటర్లకు సీరియల్ నెంబర్ 2 హస్తం గుర్తుకు ఓటు వేయాలని కార్యకర్తలతో కలిసి చేస్తున్న ఇంటింటి ప్రచారానికి విశేష ఆదరణ లభిస్తున్నదని మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్, 22వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ కు రోజు రోజుకు ప్రజా మద్దతు పెరుగుతున్నదని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పదకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులుశేరి సవితారెడ్డి, నాగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవనీత, సరిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**జయభేరి, ఉప్పల్ :**


ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ లో అభివృద్ధి చేసి చూపిస్తా, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా అంటు ఉప్పల్ డివిజన్ శ్రీనివాస హైట్స్ అపార్ట్మెంట్స్, ఇంద్రనగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ లో అభివృద్ధి చేసి చూపిస్తా, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా అంటు ఉప్పల్ డివిజన్ శ్రీనివాస హైట్స్ అపార్ట్మెంట్స్ మరియు ఇంద్రనగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ మహిళలు విజయ తిలకం దిద్ది, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపైనే ప్రజలకు నమ్మకం ఉందని, నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్ళినా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా ఎంతో అభివృద్ధి చెందిందని, గడిచిన 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో మీ కళ్ళముందే కనిపిస్తుందని, అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని అన్నారు. వచ్చే జనవరి నుంచి పేదలకు సొంతింటి కల సహకారం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెలా మూడువేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం తో పాటు ఐదు లక్షల రూపాయల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కింద 15 లక్షల రూపాయల వరకు ఆరోగ్య రక్ష అందించనున్నట్టు తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నా దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పరిష్కార దిశగా పని చేస్తానంటూ, కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నన్ను ఆశీర్వదించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరిటి కాయల భాస్కర్ డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, బాల కృష్ణ సుక్క కిరణ్, నిరంజన్ చారి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లోకి వలసలు

**జయభేరి, నవంబర్ 26:**

ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది నేతల జంప్ జిలానీలు కొనసాగుతున్నాయి. తాజాగా బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి నూనేముంతల రవీందర్ గౌడ్ కమలం పార్టీకి స్వస్తి చెప్పి గులాబీ గూటికి చేరారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం రవిందర్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని గుర్తు చేశారు. అదేవిధంగా మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించి మరోసారి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తుంకుంట మున్సిపల్ చైర్మన్ కారగుల రాజేశ్వర్ రావ్, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి శామిర్ పేట్ మాజీ ఎంపిపిలు శేఖర్ యాదవ్, నాలిక యాదగిరి లు పాల్గొన్నారు.



## జోరు పెంచిన కారు.. పెరుగుతున్న ప్రజాదరణ

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ గౌడ సంక్షేమ సంఘంతో సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి గౌడ సంఘం మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రం ఏర్పడ్డాక గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషిచేశారన్నారు. ఈత, తాటి చెట్ల పెంపకంతోపాటు పింఛన్, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి



చేస్తానని, ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ లో




అభివృద్ధి చేసి చూపిస్తా, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా అంటు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గౌడ కులస్తులు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గౌడ సంఘం అధ్యక్షులు మేడల మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సువర్ణ కిష్టయ్య గౌడ్, గౌడ సంఘం నేతలు దేవేందర్ గౌడ్, విజయ్ చందర్ గౌడ్, పూర్ణచందర్ గౌడ్, రాజేష్ గౌడ్, పాండురంగం గౌడ్, కిష్టయ్య గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ నేతలు

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 26 :**

శామిర్ పేట్ మండలం మురహరిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటికి ప్రచారం సర్పంచ్ ధార భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఓ వికలాంగ అభ్యర్థి సైతం పాల్గొని కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు , ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, భిక్షపతి, గోపాల్ రెడ్డి, వీరాచారి పాల్గొని ప్రజలకు వివరించారు.



jayabheridaily.com
ప్రభాత జయభేరి



# గువ్వలకు ప్రేమతో

## గువ్వల గెలుపు కోసం.. నల్లమలలో సాహసయాత్ర

జయభేరి, హైదరాబాద్ :

ఆ నలుగురు సాధారణ గులాబీ కార్యకర్తలు. పనిచేస్తేనే రోజు గడుస్తుంది. అయితేనేం ఓ ఎమ్మెల్యేపై అభిమానంతో ఎవ్వరూ చేయని సాహసానికి పూనుకున్నారు. కాళ్లకు చెప్పులు లేకుండా ఎండను, వానను, చలిని సైతం లెక్క చేయకుండానే పాదయాత్ర చేయాలని సంకల్పించారు. రెండు రోజుల్లో 90 కిలోమీటర్లు నడిచి రాష్ట్ర చరిత్రలో, నల్లమల గడ్డపై సంచలనం నమోదు చేశారు. ఆ యువకులు పెనిమిళ్ల గ్రామానికి చెందినవాళ్లయితే.. ఆ ఎమ్మెల్యే ఎవరో కాదు.. గువ్వల బాలరాజు. గువ్వలను విమర్శించే వారికి ఈ పాదయాత్ర చెంపపెట్టు లాంటింది. ఎవరైనా ఎమ్మెల్యేపై అభిమానంతో పార్టీ జెండాలు ఎత్తుతారు. ర్యాలీలు తీస్తారు. నినాదాలతో రెచ్చిపోతారు. కానీ పెనిమిళ్ల యువకుల కథ వేరు. ఏమాత్రం పైసా ఆశించకుండా కరిక చీకట్లో, నల్లమల్ల గుట్టల్లో సాహస పాదయాత్ర చేసి అచ్చంపేట చరిత్రలో అన్ని పార్టీలను కదిలించారు.

- పెనిమిళ్ల టు మద్దిమడుగు
- సార్ గెలవాలి.. మంత్రి కావాలి
- కిన్నెర మొగిలయ్య జీవితంలో గువ్వల వెలుగులు
- గువ్వల కోసం చిన్నారులు సైతం

**సమస్యకు వెంటనే పరిష్కారిస్తాడు : దుద్దుకూరితిరుమల్లేష్**

ఏ ఎమ్మెల్యే సార్ కు అయినా సమస్య చెప్పుకుంటే చూద్దాం లే అంటారు. కానీ గువ్వల సారు తీరు వేరు. వెంటనే అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తాడు. సార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మా గ్రామంలో అభివృద్ధి జరిగింది. 50 ఏళ్ల చరిత్రలో నేను ఎప్పుడు చూడలేదు. ఈ ఎన్నికల్లో సారును గెలిపించుకుంటాం

**మా ఊరు సార్ కు సెంటిమెంట్–కప్పెరహనోక్**

సార్ కు మా ఊరు అంటే చాలా ఇష్టం. అందుకే సార్ గెలుపు కోసం పాదయాత్ర చేసాం. ప్రతిసారీ వార్డు, సర్పంచు ఎన్నికల్లో బీఆర్ఎస్పార్టీదే గెలుపు. ఎప్పుడు స్థానిక సంస్థలు జరిగినా మా ఊరు రికార్డు క్రియేట్ చేస్తోంది. అందుకే సార్ గెలవడం పాద యాత్ర చేశాం.

**సార్ గెలవాలి.. మంత్రి కావాలి–దుద్దుకూరి రాజు**

సార్ ఇప్పటికే రెండుసార్లు గెలిచి తానేంటో నిరూపించుకున్నారు. అందుకే ముచ్చట మూడోసారి గెలిస్తే ఊహించని విధంగా డెవలప్ చేస్తాడు. అచ్చంపేటకు 200 పడకల ఆస్పత్రిని తెచ్చిన ఘనత సార్ కే దక్కింది. అందుకే సార్ గెలవాలి. మంత్రి కావాలి.

**సార్ కు పెద్ద అభిమానిని : పర్వతం రాజేష్**

ముక్కుసూటి మనిషి అంటే గువ్వల సారు, గువ్వల సారు అంటే ముక్కుసూటి మనిషి. ఏవిషయమైనా అందరి ముందే చెప్పేస్తాడు. ముఖ్యంగా అన్ని వర్గాలవారిని ఆదుకుంటాడు. సార్ ఏదీ చేసినా క్లారిటీతో ఉంటాడు. అందుకే ఆయనకు పెద్ద అభిమానిని. ఏ పని చేసినా మా ఊరుతోనేమొదలుపెడుతారు. మా ఊరు ఆయనకు గుండెకాయలాంటింది.



### పెనిమళ్ల టు మద్దిమడుగు

నవంబర్ 6 ఉదయం 4.30 గంటలకు మైనస్ డిగ్రీల చలి.. కానీ నలుగురు యువకులు అయినా పర్వతం రాజేష్, దుద్దుకూరితిరుమలేష్, కప్పెరహనోక్, దుద్దుకూరి రాజు సొంత గ్రామమైన పెనిమిళ్ల నుంచి నల్లమల దైవం ఆంజనేయస్వామిమద్ది మడుగుకు ప్రయాణం మొదలుపెట్టారు. దారి పొడవునా స్వాగతం పలికారు. కార్యకర్తలు హర్షించారు. ఇప్పటికే గువ్వల బాలరాజుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సోషల్ మీడియా పాదయాత్రను అడ్డుకున్నారు.

### అడ్డంకులు అధిగమించి

అప్పటికే చెప్పులు లేకుండా నడుస్తున్న ఆ నలుగురు చలిని సైతం లెక్క చేయకుండా మన్ననూర్ చేరుకున్నారు. దీంతో అక్కడి కాంగ్రెస్ నాయకులు యువకులను అడ్డుకొని అడ్డంకులు క్రియేట్ చేశారు. అయినా బెదిరింపులకు భయపడకుండా ఎమ్మెల్యే సతీమణి గువ్వల అమల విషయం తెలుసుకొని అండగా నిలిచారు. స్థానిక నాయకుల సాయంతో కుమ్మరోని పల్లెలో ఆశ్రయంపొందారు. ఆ తర్వాత రెండో రోజు కూడా అడ్డంకులు మొదలయ్యాయి. కుమ్మరోని పల్లెలో మొదలైన పాదయాత్రకు వర్షం అడ్డంకి కలిగించినప్పటికీ ముందుకు సాగారు.
పదుర, వంకేశ్వరం మీదుగా మద్దిమడుగకు ప్రయాణం సాగింది.
దారిలో జంతువులు ఎదురైనా యువకులు ఆగకుండా పాదయాత్రకు దిగ్విజయంగా ముందుకు సాగింది. మద్దిమడుగు సాక్షిగా అక్కడి పూజలు చేసి ఎమ్మెల్యే గెలుపు కోసం మొక్కలు చెల్లించుకున్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు ఈరోజు ఎన్నికలప్రచారం షెడ్యూల్ ఇదే

అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వలబాలరాజు ఈరోజు తనఎన్నికలప్రచారంలో భాగంగా పదర, బల్మూరు, లింగాల మండలాల్లోపర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకుపదర మండల కేంద్రంలో ఎన్నికలప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకుబల్మూరుమండలంలోనికొండనాగులలోఎన్నికలప్రచారంలోపాల్గొననున్నారు. సాయంత్రం 7 గంటలకు లింగాల మండల కేంద్రంలో ఎన్నికలప్రచారంలో పాల్గొంటారు. ఈసందర్భంగాపదర, బల్మూరు, లింగాల మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతంచేయాలనిబీఆర్ఎస్నేతలు కోరారు.











# దొరల మాటలు నమ్మొద్దు

- వలస వాదులను తరిమి కొట్టండి
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జా యాదవ్
- తెలంగాణ వచ్చిన నియంత పాలనపోలేదు
- కల్లి బొల్లి మాటలతో మోసపోవద్దు... మోసపోతే గోసపడతాం
- నా పోరాటంలో న్యాయం ఉంటే నాకు మద్దతు తెలపండి
- నీ కడుపున పుట్టిన బిడ్డగా మీ రుణం తీర్చుకుంటా..
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

ఆంధ్ర పాలకుల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకుంటే సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికీ కూడా నియంత పాలన పోలేదని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 37,39,42 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లి బుల్లి మాటలు చెప్పి ఎన్నికలకు వస్తున్న అగ్రకుల నాయకులను నమ్మి మోసపోవద్దని, నమ్మితే గోస పడతామని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి అబద్ధాలు చెప్పి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న నియంత పాలనతోపాటు తనకు లాభం జరిగే పనులు మాత్రమే చేశాడు తప్ప పేద ప్రజల కోసం ఏమి చేయలేదని అన్నారు. అక్రమ సంపాదనతో వేలకోట్ల రూపాయలు సంపాదించి అగ్రకుల నాయకులకు అండగా ఉంటూ బహుజనుల పై ఉక్కు పాదం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో న్యాయం ఉంటే బహుజనుల అంతా నాకు మద్దతు పలికి ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్, బిఎస్పీ జిల్లా నాయకులు మీర్ అక్బర్, కుంభం నాగరాజు, పగిళ్ల శరత్, పాలకూరి కృష్ణ, గండు నర్సి, సట్టు నాగయ్య అంతటి వంశీ, ఎలుగూరి నాగయ్య, కోళ్ల రేణుక, నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.







# బహుజన వాదాన్ని బతికించండి

- బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

బహుజన వాదాన్ని బతికించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని పలు సెంటర్లలో మార్నింగ్ వాకర్స్, విద్యావంతులను, శబరి హోటల్ వద్ద పలువురు నీ కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులంతా ఏకమైతే రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని అన్నారు. నియంత పాలన నుంచి విముక్తి పొందాలంటే బి ఎస్ పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.





29, 13వార్డ్ పరిధిలోని అంజనా పురి కాలనీ లో గడప గడప ప్రచారం లో భాగంగా వట్టే జానయ్య యాదవ్ ఏనుగు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రచారం చేస్తున్న యువకులు.



# అభివృద్ధి పేరుతో కమిషన్లు

- వాడవాడనా బహుజనవాదం
- ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

అభివృద్ధి పేరుతో ప్రజలు మోసం చేసి కమిషన్ తీసుకుంటున్న మంత్రి జగదీష్ రెడ్డికి ఓటమి తప్పదని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు అన్నారు. ఆదివారం ఆత్మకూర్(S) మండలం రామన్నగూడెం, బొప్పారం,మిడతన పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా బహుజన వాదం బలపడుతుందని,బిఎస్పి పార్టీ నుంచి అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం పనులు చేస్తున్నారే తప్ప ప్రజల కోసం కాదని అన్నారు. పలు పార్టీల నుంచి పోటీ చేసిన వారిలో ఒకాయన అరగంట సేపు నిలబడలేడనీ,ఒకాయన అరగంట టైం ఇవ్వలేడనీ అన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఓట్లు వేసి ముందు తరాల భవిష్యత్తును అంధకారంలో ఉంచవద్దని ప్రజలను కోరారు. ముందు తరాల భవిష్యత్తు బాగుండాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో పాతర్ల పహాడ్ సర్పంచ్ కేశబోయిన మల్లయ్య యాదవ్,దండ బిక్షం, మట్టిపల్లి రవి,దుబాని యాదయ్య, వీరబోయిన సైదులు,కృష్ణ,జటంగి సైదులు, సిరిసవడ జానయ్య,కొమ్ము ప్రసాద్, వీరబోయిన శ్రీశైలం, పరాల యాదగిరి, బయ్య సురేష్,అనిల్, ఉప్పుల గణేష్, భారి అశోక్,వీరబోయిన లింగయ్య,పగిల్ల శరత్, మహేష్ గ్రామస్తులు,పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**జయభేరి, సూర్యాపేట :**

నేడు ఆత్మకూరు ఎస్ మండలం, కందగట్ల గ్రామం వాస్తవ్యులు నర్సింగుల శ్రీరాములు గౌడ్ స్వర్గస్తులైనారు వారి పార్థివ దేహం కి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ వట్టే జానయ్య యాదవ్ సతీమణి వట్టే రేణుక, పార్టీ నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.







# అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలి

**జయభేరి, తుంగతుర్తి :**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేలు కి తమ సంఘం ఎమ్మార్పీఎస్ నుండి పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడి తెలిపారు. మందుల సామేలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన వ్యక్తి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే. స్థానికుడైన. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగ ప్రజలంతా రాజకీయాలకతీతంగా ఓటు వేసి 50 వేల మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అనేక రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా మాదిగల పై జరుగుతున్న వివక్షత దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులకు చరమగీతం పాడాలంటే నిస్వార్థ పరుడైన. ప్రజల మనిషి సౌమ్యుడు మందుల సామేలు. మాదిగ సామాజిక వర్గం మొత్తం ఏకంగా పార్టీలకు అతీతంగా ఓట్లు వేయాలని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి తుంగతుర్తి నియోజకవర్గం లోని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అగ్రకుల ప్రజాస్వామికవాదులు . విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలు. రాజకీయాలకు అతీతంగా స్థానికుడైన మందుల సామేలు కు ఈనెల 30వ తేదీన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ నాగారం మండల కమిటీ నాయకులు చింతకుంట్ల నరేందర్ మాదిగ, బొట్టు సురేష్ మాదిగ.బొట్టు అంజయ్య.వంగూరి దామోదర్, ఏల పాపయ్య, గుండ్ల సాయిబాబా, ఇటికల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

**జయభేరి, సూర్యాపేట :**

పట్టణ పరిధిలోని 18వ వార్డు పరిధిలోని సుందరయ్య నగర్ కు చెందిన ఓర్సు శెట్టయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జానయ్య యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట దిలీప్, పగిళ్ల శరత్ తదితరులు ఉన్నారు.

# మాన్యువల్ డ్రిల్లింగ్‌కు అధికారులు రెడీ.. సహాయక చర్యలకు ఆటంకాలు..



ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ టన్నెల్‌లో చిక్కుకు పోయిన కార్మికులను కాపాడేందుకు మాన్యువల్ డ్రిల్లింగ్ రెడీ అయ్యారు అధికారులు. శిథిలాల ద్వారా ఆగర్ మెషీన్‌తో చేస్తున్న డ్రిల్లింగ్‌కు మళ్లీ మళ్లీ అవాంతరాలు ఎదురువుతుండటంతో మాన్యువల్ డ్రిల్లింగ్ చేయాలని భావిస్తున్నారు. 14 రోజులుగా సిల్‌క్యారా సొరంగంలో కూలీలు చిక్కుకుని పోయి ఉన్నారు. వారిని బయటకు తీసేందుకు ఆగర్ మెషీన్‌తో డ్రిల్లింగ్ చేస్తుండగా శుక్రవారం రాత్రి ఇనుపపట్టీ అడ్డుపడి నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఆగర్ మెషీన్‌ను పక్కనపెట్టి మనుషులతో.. డ్రిల్లింగ్ చేయాలని నిర్ణయించారు. అయితే మాన్యువల్ డ్రిల్లింగ్‌కు సమయం ఎక్కువపడుతుంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఆగర్ మిషన్‌ను బయటకు తీసిన తర్వాతే మాన్యువల్ డ్రిల్లింగ్ చేపట్టే అవకాశం ఉంది. మరోవైపు సహాయక చర్యలకు పదేపదే ఆటంకాలు కలగడం కార్మికుల కుటుంబాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. టన్నెల్ లోపలికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు సీఎం పుష్కర్‌సింగ్ ధామి. సిల్‌క్యారా సొరంగంలో ఇరుక్కుపోయిన ఆగర్ మెషిన్ బ్లేడ్లను కట్ చేసేందుకు ప్లాస్మా కట్టర్‌ను వినియోగించాలి. ఈ యంత్రాన్ని హైదరాబాద్ నుంచి విమాన మార్గంలో తీసుకొచ్చారు. మొత్తం మీద ఇప్పటివరకూ 48.6 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరగ్గా, 46.8 మీటర్ల వరకూ కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 800 ఎంఎం వ్యాసం గల స్టీలు పైపుల ఏర్పాటు పూర్తయింది. కార్మికులను చేరుకునేందుకు మరో 12 మీటర్ల పైపును అమర్చాల్సి ఉంది.

అయితే మాన్యువల్ డ్రిల్లింగ్‌తో ఈ రెస్క్యూ కాస్త ఆలస్యంగా కానున్నట్లు తెలుస్తోంది. టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికులు క్షేమంగానే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. పైప్‌తో కార్మికులకు ఆహారంతో పాటు ఆక్సిజన్‌ను పంపిస్తున్నారు. ఎప్పటివరకు కార్మికులను టన్నెల్ నుంచి బయటకు తీసుకువస్తారన్న విషయంపై మాత్రం క్లారిటీ రావడం లేదు.

# వార్షికోత్సవంలో అపశృతి

కొచ్చి సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ (CUSAT) వార్షికోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. వార్షికోత్సవంలో తొక్కిసలాట జరిగి నలుగురు విద్యార్థులు దుర్మరణం చెందారు. దాదాపు 64 మంది విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన వారిలో నలుగురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉందని కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. కొచ్చి యూనివర్సిటీ వార్షికోత్సవం సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో శనివారం రాత్రి ప్రముఖ గాయని నికితా గాంధీ మ్యూజికల్ షో ఏర్పాటు చేశారు. హఠాత్తుగా వర్షం కురవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. వర్షం నేపథ్యంలో బయట వేచి ఉన్న వారంతా ఒక్కసారిగా ఓపెన్‌ఎయిర్ ఆడిటోరియంలో పరుగులు తీశారు. కొచ్చి యూనివర్సిటిలో తొక్కిసలాట ఘటనపై కోజికోడ్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం రాత్రి 8:30 గంటలకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన మంత్రుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ దుర్ఘటనపై సీఎం పినరయ్ విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి




## అధికార బలంతో వరుసగా జర్నలిస్టులపై దాడులు

- **మీడియాపై దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.. టీయూడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు**
- **శామీర్ పేట లో ని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో విలేకరుల నిరసన**

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 26:**

శామీర్ పేట్ విలేకరులపై టిఆర్ఎస్ నాయకులు దాడి ప్రజాస్వామికమని . విలేకరులపై దాడికి పాల్పడిన, దూషించిన ఇంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి శామీర్ పేట్ మండల విలేకరులు డిమాండ్ చేశారు. ఆదివారం శామిర్ పేట్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం శనివారం శామిర్ పేట్ లోని సెలబ్రిటీ రిసార్ట్ లో స్థానిక విలేఖరి పై జరిగిన దాడిని ఖండిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం టి యు డబ్ల్యూ జే( ఐ జే యు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ. శామిర్ పేట్ లోని సెలబ్రిటీ క్లబ్ రిసార్ట్ లో విలేకర్ పై బిఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడడం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంలో అక్రమాలకు పాల్పడుతున్న వారి విషయాలను విలేకరులు అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వాటిని గోప్యంగా ఉంచవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. కానీ సమాచారం అందించిన విలేకరుల వివరాలను అధికారులు అక్రమార్కులకు ఇస్తున్నారని ఆయన వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా మ్యాప్సిల్ కమిటీ కన్వీనర్ దేశం కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పండుగ రామకృష్ణ,పన్నాల బాల్ రెడ్డి,పాక రవీందర్, నాయకులు శేషారెడ్డి,రవీందర్ గౌడ్, భాధితులు పాల్గొన్నారు.




## లీడర్స్‌ను భయపెడుతోన్న టెక్నాలజీ.. ఎన్నికల వేల ఇదేం తలనొప్పి..

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 26 :**

తెలంగాణలోని రాజకీయ పార్టీలకు డీప్ ఫేక్ వీడియోల టెన్షన్ పట్టుకుంది. ప్రత్యర్థి పార్టీలు డీప్ ఫేక్ వీడియోలతో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు అంచనా వేస్తున్నాయంటా. డీప్ ఫేక్ వీడియోలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హల్ చల్ చేయబోతున్నయా. ? తెలంగాణ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. రాజకీయ పార్టీలు హోరా హోరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలను ఎదో రకంగా దెబ్బ తీసేందుకు వ్యూహాలు రచిస్తూ, అమలు చేసే పనిలో ఉన్నాయని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. అదే సమయంలో ఆయా పార్టీలలు.. తమ రాజకీయ ప్రత్యర్థులు వేస్తున్న ఎత్తుగడలను తిప్పికొట్టే పనిలో ఉన్నాయట. ఈ వ్యవహారంకు సోషల్ మీడియాను వేదికగా మార్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారిని టాక్. ఇక ప్రచారం చివరి దశలో ఉండడంతో ప్రత్యర్థి పార్టీ లు ఏ విధంగా దాడి చేస్తాయి అని లెక్కలు వేసుకునే పనిలో ఉన్నాయన్న చర్చ ఇప్పుడు జరుగుతోంది. తాజాగా ఇప్పటికే ఫిల్మ్ ఇండస్ట్రీకి ఇబ్బందికరంగా మారిన డీప్ ఫేక్ వీడియోల అంశం ఇప్పుడు రాజకీయ పార్టీలకు టెన్షన్ పెట్టనుందన్న చర్చ ఇప్పుడు మొదలైంది. డీప్ ఫేక్ విడియోల వ్యవహారం ఇప్పటికే హాట్ టాపిక్ అయ్యింది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలు డీప్ ఫేక్ వీడియోలు తో ఇబ్బంది పెడతారన్న అభిప్రాయంతో రాజకీయ పార్టీలు ఉన్నాయి. అందుకే డీప్ ఫేక్ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులను ఆయా పార్టీలు కోరుతున్నాయి. ఇటు సోషల్ మీడియా కార్యకర్తలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఓటర్లు డీప్ ఫేక్ వీడియోలతో ప్రభావితం కాకుండా కోరుతున్నారు. అయితే మొత్తంగా రాజకీయ పార్టీలకు డీప్ ఫేక్ వీడియోల టెన్షన్ పట్టుకున్నట్టు కనిపిస్తోంది. మరి నిజంగానే ఈ డీప్ ఫేక్ వీడియోలు ఈ ఎన్నికల్లో ఏమైనా ప్రభావం చూపుతుతాయా.? లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ.. నిరుద్యోగులతో చిట్ చాట్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 26 :**

పోలింగ్ డేట్ దగ్గరపడటంతో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. వరుస సమావేశాలు, సభలతో ప్రచారం నిర్వహిస్తోంది. ఈ తరుణంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రాహుల్ గాంధీ పగలంతా సభలు, రోడ్‌షోలో పాల్గొంటున్నారు. రాత్రిపూట పార్టీనేతలతో సమావేశాలు, నిరుద్యోగ యువతను కలిసేందుకు ఆసక్తి చూపుతున్నారు. తాజాగా.. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డు సమీపంలోని అశోక్‌నగర్‌లో ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతోన్న నిరుద్యోగులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. యువకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాళ్లు చెప్తున్న బాధలన్నింటినీ ఓపికగా విన్నారు. వారి బాధలు తన మనసును కలిచివేశాయని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక..అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నిరుద్యోగులతో కలిసి రాహుల్ గాంధీ చిక్కడపల్లిలోని బావార్చి హోటల్‌లో బిర్యానీ తిన్నారు.

# ఎయిర్ పొల్యూషన్ కు ఫుల్ స్టాప్ ఎప్పుడు


**జయభేరి, హైదరాబాద్ :**



ఢిల్లీ మహానగరం ఇప్పటికే వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. చలిని తట్టుకోవడానికి చలిమంటలు వేయడం, పంట పూర్తయిన తర్వాత కొయ్యకాళ్లను కాల్చడం, రవాణా వాహనాల నుంచి వచ్చే పొగ, అవి నిరంతరం లేపే ధూళి... ఇవన్నీ వాయు నాణ్యతను దారుణంగా తగ్గిస్తున్నాయి. వాయు కాలుష్య సమస్య ఢిల్లీలో తీవ్రంగా ఉన్నప్పటికీ, దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఇది పట్టించుకోవాల్సిన అంశమే. ఈ తీవ్ర సమస్యను ఎదుర్కోవడానికి, ఉద్గారాల జాబితా అని చెబుతున్న కారకాల పరిమాణంపై కేవల సమాచారం సరిపోదు. ఈ ఉద్గారాల మూలాలపై డేటా అందుబాటులోకి వచ్చినప్పుడు మాత్రమే ప్రభావవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చు. ప్రాథమికంగా ఉన్న సమాచారంతో కొన్ని సమర్థవంత మార్గాలనైతే చేపట్టవచ్చు. చలిని తట్టుకోవడానికి కలపను కాల్చడం, తదుపరి పంటకు నేలను సిద్ధం చేయడం కోసం పంట కోతల తర్వాత మిగిలిన చెత్తను తగులబెట్టడం, రవాణా వాహనాల నుంచి ఉద్గారాలు వెలువడటం, అనేక మూలాధారాల నుండి వచ్చే ధూళి కలిసి ఒక ప్రాణాంతక మిశ్రమాన్ని సృష్టిస్తాయి. కొన్నేళ్లుగా ప్రజలు తమ నివాసాల నుంచి బయటకు రావడం కూడా క్షేమకరం కాని పరిస్థితి. స్పష్టంగా చెప్పాలంటే, ఇది కొనసాగకూడదు. పరిష్కారాన్ని కనుగొనడానికి, ఢిల్లీ ప్రభుత్వం గాలి నాణ్యతా నిర్వహణ కోసం ఒక కమిషన్ను కూడా ఏర్పాటు చేసింది.ఈ తీవ్ర సమస్యను ఎదుర్కోవటానికి వ్యూహాలను రూపొందించడం కోసం, ఉద్గారాల జాబితా అని చెబుతున్న కాలుష్య కారకాల పరిమాణంపై కేవలం సమాచారం సరిపోదు. ఈ ఉద్గారాల మూలాలపై డేటా అందుబాటులోకి వచ్చినప్పుడు మాత్రమే ప్రభావ వంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చు. వాటి కాలాను గుణమైన వైవిధ్యాలతోపాటు, ఈ ప్రతి ఒక్క మూలాధారం నుండి ఉద్గారాల వాటా ఎంత అనేది కీలకం. గాలి నాణ్యతా నిపుణులు దీనినే మూల విభజనగా సూచిస్తారు. సరళంగా చెప్పాలంటే, మనం ఎదుర్కొనే కాలుష్య స్థాయికి వివిధ కార్యకలాపాలు ఎలా కారణం అవుతున్నాయనేది ఇది మనకు తెలియజేస్తుంది.ఈ ప్రతి మూలాధారం నుండి వచ్చే మొత్తం ఉద్గారాల వాటా ఏడాది పొడవునా లేదా రోజంతా కూడా స్థిరంగా ఉండదు. ఇంకా, అవి నగరంలోని వివిధ ప్రాంతాలలో కూడా మారుతూ ఉంటాయి. అందువల్ల, రోజులో ఏ సమయంలో లేదా సంవత్సరంలో ఏకాలంలో, లేదా నగరంలోని ఏయే ప్రదేశాలలో కాలుష్యానికి దోహద పడుతున్నవి ఏమిటన్నది అర్థం చేసుకోవడం ముఖ్యం. నిపుణులు మూలాలను కనుగొనడానికి ప్రయత్నించినప్పుడు సాధారణంగా నాలుగు ముఖ్యమైన అధ్యయనాలను సూచిస్తుంటారు. అవి: ఒకటి, ఢిల్లీ కోసం... ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాన్పూర్ సమర్పించిన కాలుష్య మూలాల విభజన,మూలాల జాబితా (2015); రెండు, ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ (తేరి) అధ్యయనం (2018); మూడు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా అధ్యయనం (2018); ఇక నాలుగవది, సిస్టమ్ ఆఫ్ ఎయిర్-క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్(సఫర్) అధ్యయనం (2018).గాలి కాలుష్యానికి వివిధ కారకాలు అందిస్తున్న సాపేక్ష సహ కారంలో గణనీయ స్థాయిలో సీజన్ పరమైన తేడాలు ఉన్నట్లు ఈ అధ్యయనాలు చూపుతున్నాయి. వేసవిలో, ధూళి ప్రభావం దాదాపు 31-34 శాతం వరకు పెరుగుతుంది. శీతాకాలంలో దాని వాటా 6-15 శాతం వరకు తగ్గుతుంది. వాహనాలు, పరిశ్రమలు, బయోమాస్ దహనం తోడ్పాటు శీతాకాలంలో దాదాపు 85-94 శాతం వరకు పెరుగుతుంది. ముఖ్యంగా ద్వితీయ కణాల వాటా (సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, అమ్మోనియా, అస్థిర కర్బన సమ్మేళనాలు వంటి దహన మూలాల నుండి వాతావరణంలో ఏర్పడేవి) శీతాకాలంలో 26-30 శాతంగా, వేసవిలో 15-17 శాతంగా ఉంటుంది.స్పష్టంగా, రవాణా, రహదారిపై ధూళి అనేవి సంవత్సరం పొడవునా గాలి కాలుష్యానికి ముఖ్యమైన దోహదకారులు. అయితే, అధ్యయనాలు జరిగిన సమయంలో కొయ్యకాళ్ల దహనం ప్రధాన సమస్యగా లేదు. అందువల్ల దాని ప్రభావం గురించి తగినంత సమాచారం లేదు. అయినప్పటికీ, గాలి కాలుష్యానికి అధికంగా దోహదం చేస్తున్న కొయ్యకాళ్ల దహనం ఒక నెల వ్యవధిలో మాత్రమే జరుగుతుందిరహదారిపై ధూళిని తగ్గించడానికి, మోటారు వాహనాల నుండి ఉద్గారాలను తగ్గించడానికి తీసుకోగల చర్యలు దీర్ఘకాలికమైనవి. రహదారి దుమ్ముతో వ్యవహరించడానికి రోడ్డు పక్కలను పచ్చగా మార్చడం లేదా వాటిపై నీటిని చిలకరించడానికి గట్టి ప్రయత్నం అవసరం. ఢిల్లీ ప్రభుత్వం దీన్ని తప్పనిసరి చేయాలి.రవాణా రంగం నుండి ఉద్గారాలను తగ్గించడానికి అనేక విధాలుగా ప్రయత్నించవచ్చు. వాటిలో ముఖ్యమైనది వ్యక్తిగత మోటారు వాహనాల నుండి ప్రజా రవాణాకు మారేలా గణనీయంగా ప్రభావితం చేయడం. ఢిల్లీ నగరంలో ఇప్పటికే 400 కిలోమీటర్ల మెట్రో రైలు నెట్వర్క్ పనిచేస్తుండగా, చిట్టచివరి గమ్యం వరకూ అనుసంధానం లేకపోవడం వల్ల దాని వినియోగానికి ఆటంకం ఏర్పడుతోంది. మెట్రో రైలు వ్యవస్థను పూర్తి చేయడానికి, పబ్లిక్ బస్సు వ్యవస్థలను విస్తృతంగా పెంచడం, మెరుగుపరచడం ఎంతగానో అవసరం. వ్యక్తిగత మోటారు వాహన వినియోగదారులు కూడా ఆకర్షితులయ్యేలా అధిక నాణ్యతా సేవలను అందించే స్థానిక బస్సు సేవలను నిర్వహించడం అవసరం. ఇరుగుపొరుగు వారికి సేవ చేయడానికి స్థానిక సర్క్యులేటర్ సేవలను నిర్వహించడం కూడా సరైన దిశలో ఒక అడుగు. అత్యధికంగా ట్రాఫిక్ ఉండే రహదారులను గుర్తించడం ద్వారా వాటిని వన్ వేలుగా మార్చడం, ట్రాఫిక్ ప్రవాహాన్ని సులభతరం చేయడానికి, పనిలేకుండా ఉన్న వాహనాల నుండి ఉద్గారాలను తగ్గించడానికి దోహదపడుతుంది. ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్స్ను (ఐటిఎంఎస్) పరిచయం చేయడం కూడా ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికీ, నిష్క్రియాత్మక ఉద్గారాలను తగ్గించడానికీ మరొక మార్గం. ఇటీవల ప్రతిపాదించిన ప్రీమియం బస్ అగ్రిగేటర్ పథకం సరైన దిశలో ఒక అడుగు.పార్కింగ్ రుసుములను పెంచడంతోపాటు, రద్దీ సమయంలో అధికంగా వసూలు చేసే వ్యవస్థను ప్రవేశపెట్టడం వలన ప్రజలు వారి వ్యక్తిగత మోటారు వాహనాలను ఉపయోగించకుండా నిరోధించ వచ్చు. ఎలక్ట్రిక్ చలనశీలతకు ఇటీవల ఏర్పడుతున్న ప్రాధాన్యత కూడా సరైన దిశలో మరొక అడుగు అని చెప్పాలి. ఎందుకంటే ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవంగా ఎటువంటి కాలుష్యాన్నీ విడుదల చేయవు.మరొక ముఖ్యమైన కాలుష్య సహకారి ఏదంటే, ముఖ్యంగా చలికాలంలో వెచ్చగా ఉండటానికి పేద పౌరులు కట్టెలను కాల్చడం. ఈ సమస్యను తగ్గించడానికి, నిరాశ్రయులైన వారి కోసం పెద్ద సంఖ్యలో ఆశ్రయాలను ఏర్పర్చేందుకు అవకాశాలను అన్వేషించాలి. ఈ అశ్రయాలను స్వచ్ఛమైన శక్తి రూపాలను ఉపయోగించి వెచ్చగా ఉంచవచ్చు. ఇటువంటి ఆశ్రయాలు పేదలకు మరింత సౌకర్యవంతమైన గూడును అందించడంతోపాటు వాయు కాలుష్యాన్ని తగ్గించడం అనే ద్వంద్వ ప్రయోజనాలకు కూడా చక్కగా ఉపయోగ పడతాయి. అనేక ఫ్లై ఓవర్ల కింద ఉన్న స్థలాన్ని దీని కోసం ప్రయోజ నకరంగా ఉపయోగించవచ్చు.ఇంకా, దీన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం కోసం రోజులో, సీజన్లలో మూలాల విభజన డేటాను సేకరించే వ్యవస్థ అవసరం. ఢిల్లీలోని గాలి నాణ్యత సమస్యలను మరింత శాశ్వత ప్రాతిపదికన అంతం చేసేందుకు ఈ రకమైన సాధారణ డేటా ఉపయోగ పడుతుంది. 'బిగ్ డేటా'కు ప్రాధాన్యత ఉంటున్న ఈ యుగంలో, ఇది ఎంతమాత్రమూ సమస్య కాకూడదు.

# కరెంట్ కష్టాలు పోయినట్టేనా..

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 26 :**



అప్పుడెట్లుండే తెలంగాణ.. ఇప్పుడెట్లుంది తెలంగాణ" తెలంగాణలో ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి పదేపదే భారత రాష్ట్ర సమితి చేస్తున్న ప్రచారం ఇది. అన్ని రంగాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని.. విద్యుత్ ఉత్పత్తిలో, విద్యుత్ వాడకంలో దేశంలోనే ప్రథమ స్థానంలో కొనసాగుతోందని భారత రాష్ట్ర సమితి చెప్పుకుంటుంది. కరెంట్ కావాల్నా, కాంగ్రెస్ కావాలా అని కెసిఆర్ పదేపదే అంటున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని కేటీఆర్ హెచ్చరిస్తున్నారు. నాటి చీకట్లు మళ్ళీ మనం చూడాలా అని హరీష్ రావు భయపెడుతున్నారు. కానీ నిజంగా తెలంగాణ ఆ స్థాయిలో విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని సాధించిందా? గులాబీ పార్టీ చెబుతున్నట్టు విద్యుత్ రంగంలో తిరుగులేని విజయాలను నమోదు చేసిందా? అంటే కాదు అనే సమాధానం వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేసే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వెలువరించిన నివేదిక లో పలు ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి."తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ విద్యుత్ స్థాపిత సామర్థ్యం 7770 మెగావాట్ల నుంచి 18 వేల మెగావాట్లకు పెరిగింది. ఇది దేశంలోనే రికార్డు" ఇదీ కేసీఆర్ నుంచి గల్లి లీడర్ వరకు చేసే ప్రచారం. వాస్తవంగా ఇందులో అనేక నిజాలను ప్రభుత్వం దాచిపెట్టింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ దేశంలోని వివిధ రాష్ట్రాల విద్యుత్ స్థాపిత సామర్థ్యాలపై అక్టోబర్ 2023 నివేదికను ఇటీవల ప్రచురించింది. దీని ప్రకారం తెలంగాణలో విద్యుత్ స్థాపిత సామర్థ్యం 31 అక్టోబర్ 2023 నాటికి 18,792 మెగావాట్లు. అంటే జూన్ 2014 నాటికి తెలంగాణ విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7770 మెగావాట్లు.. అంటే తొమ్మిదిన్నర సంవత్సరాల లో తెలంగాణ విద్యుత్ స్థాపిత సామర్థ్యం 141% పెరిగింది. ఇదే నివేదికలో మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ స్థాపిత సామర్థ్యం వివరాలు కూడా ఉన్నాయి.. అక్టోబర్ 31 2023 నాటికి 26,706 మెగావాట్లు. రాష్ట్రం విడిపోయి నాటికి ఏపీ స్థాపిత సామర్థ్యం 8,947 మెగా వాట్లు. అంటే 9 1/2 సంవత్సరాలలో ఏపీ సాధించిన అభివృద్ధి 198%. అంటే ఇది తెలంగాణ వృద్ధి రేటు కంటే చాలా ఎక్కువ.విద్యుత్ ప్రాజెక్టుల స్థాపిత సామర్థ్యం వృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్ అని భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న ప్రచారం మొత్తం అబద్ధమని తేలిపోయింది. ఇక ఇక్కడే స్థాపిత సామర్థ్యం గురించి మనం కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఒక రాష్ట్రానికి అనేక మార్గాలలో విద్యుత్ వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టీఎస్ జెన్కో, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఎన్టిపిసి, ఎన్హెచ్పిసి, ఎన్పీసీ, ఎన్ఎల్సి లాంటి సంస్థల నుంచి రాష్ట్రానికి వచ్చేవాటా, ప్రైవేటు ప్రాజెక్టుల నుంచి దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా, సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా (ఇవి కూడా 99% ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉంటాయి) విద్యుత్ వస్తుంది.. మంచి వీటి నుంచి వచ్చే విద్యుత్ కూడా సరిపోక పోతే బహిరంగ మార్కెట్ లో ఎక్స్చేంజెస్ ద్వారా ఎప్పటికప్పుడు విద్యుత్ కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది. మొత్తం 18,792 మెగావాట్ల సామర్థ్యంలో తెలంగాణ ప్రభుత్వం 9 1/2 సంవత్సరాలలో మొదలుపెట్టి పూర్తి చేసింది కేవలం 1780 మెగావాట్లు మాత్రమే. అంటే మొత్తం సామర్థ్యంలో 10 శాతం లోపే. అంటే మిగతా విద్యుత్ మొత్తం ఇతర మార్గాలు, గత ప్రభుత్వాలు సింహభాగం కడితే ఇప్పుడు పూర్తి చేసిన వాటి నుంచి వచ్చింది. ఇక ఈ 1,780 మెగావాట్లలో కూడా 1,080 మెగా వాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ గోదావరి నది ఒడ్డున కట్టడంతో అది చిన్నపాటి వరదలకే మునిగిపోతుంది. ఏపీలో పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఈ థర్మల్ పవర్ స్టేషన్ నీడ మునగడం ఖాయం. ఇక నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం మొత్తం ఒక విద్యుత్ గ్రిడ్ లాగా మారిపోయింది. దీని ప్రకారం ఒక రాష్ట్రంలో ఎంత స్థాపిత సామర్థ్యం ఉందనే విషయం పెద్ద లెక్కలోకి రాదు. మనదేశంలో ఏ మూల నుంచైనా తక్కువ ధరకు విద్యుత్ కొనే అవకాశం ఉంది. అయితే దురదృష్టవశాత్తూ తెలంగాణ ప్రభుత్వం పూర్తిచేసిన భద్రాద్రి ప్రాజెక్ట్, భవిష్యత్తులో పూర్తయ్యే 4వేల మెగావాట్ల యాదాద్రి ప్రాజెక్టులు దేశంలోనే అత్యంత ఖరీదైన విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు. ఇదంతా చదివిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా మెరుగైనట్టు కనిపిస్తోంది కదూ! మీకు అలాంటి సందేహం రావడంలో ఆశ్చర్యం లేదు. కానీ బహిరంగ మార్కెట్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనడం ద్వారా కొరతను అధిగమిస్తున్నది. తెలంగాణలో మాత్రమే కాదు 2015 తర్వాత దేశం మొత్తంలో విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగైంది. దీనికి కారణం గతంలో దేశవ్యాప్తంగా మొదలుపెట్టిన ప్రాజెక్టులు పూర్తి కావడమే.. కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ బొగ్గు సరఫరా మెరుగవడం వల్లే దేశంలో 20 కి పైగా రాష్ట్రాలలో ప్రస్తుతానికి విద్యుత్ కోతలు లేవు. మిగతా రాష్ట్రాల్లో కూడా విద్యుత్ కోతలు నామమాత్రంగా ఉన్నాయి. బహిరంగ మార్కెట్లో విద్యుత్ ను కొనగలిగే ఆర్థిక స్తోమత ఉండే రాష్ట్రాలకు పెద్దగా ఇబ్బంది ఉండదు. తెలంగాణ రాష్ట్రం స్తోమత లేక పోయినప్పటికీ విద్యుత్ సంస్థల ఆస్తులు పూర్తిగా తాకట్టు పెట్టి విద్యుత్ కొంటోంది.. ప్రభుత్వం రాయితీలు పూర్తిగా చెల్లించకపోవడంతో విద్యుత్ సంస్థలు 52 వేల కోట్ల నష్టాలతో ఆర్థికంగా దివాలా అంచున ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఇన్ని వాస్తవాలు కనిపిస్తున్నప్పటికీ వాటిని మరుగున పెట్టి తెలంగాణ వెలిగిపోతోంది అని ప్రకటనలు చేయడం భారత రాష్ట్ర సమితికే చెల్లింది. కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆఫ్ ఇండియా వెలువరించిన పూర్తి నివేదిక..



## మీకు ఇంకా ఓటర్ స్లిప్ రాలేదా.? మీరే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 26 :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. ప్రచారానికి ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అధికార పార్టీ మొదలు జాతీయ పార్టీలు సైతం ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఎన్నికల నిర్వహణకు అధికారులు సైతం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు సజావుగా సాగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఉన్న ఓటర్లందరికీ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసింది. ఇంటింటికీ అధికారులు వెళ్లి ఈ స్లిప్పులను అందించారు. ఈ ప్రక్రియ నవంబర్ 25వ తేదీ (నిన్నటి)తో ముగిసింది. అయితే ఇప్పటికీ కొన్ని అనివార్య కారణాలతో కొందరికి ఓటర్ స్లిప్పులు అందని పరిస్థితి నెలకొంది. అసలు ఓటు హక్కు ఉందా.? లేదా.? ఉంటే ఏ పోలింగ్ కేంద్రంలో వేటు వేయాలనే వివరాలన్నీ ఈ స్లిప్స్‌లోనే పేర్కొంటారు. మరి ఓటర్ స్లిప్ లేకపోతే ఓటు వేసేది ఎలా.? ఇలాంటి వారి కోసమే ఎన్నికల సంఘం ఓ అవకాశాన్ని కల్పించింది. ఓటర్లే నేరుగా తమ ఓటర్ స్లిప్పులను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకును వెసులుబాటు కల్పించారు. ఇందుకోసం ముందుగా వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అనంతరం అక్కడ అడిగిన సమాచారాన్ని అందించాలి. దీంతో వెంటనే ఓటరు వివరాలు, సీరియల్ నంబర్, పోలింగ్ కేంద్రం, పోలింగ్ సమయం, పోలింగ్ స్టేషన్ నంబర్ తదితర వివరాలు డిస్‌ప్లే అవుతాయి. ఓటరు నమోదు సమయంలో ఇచ్చిన ఫోన్ నెంబర్ సాయంతో స్లిప్పును పొందొచ్చు. ఈ స్లిప్‌ను ప్రింట్ తీసుకుంటే సరిపోతుంది. ఓటు వేసు సమయంలో ఈ స్లిప్‌తో పాటు.. ఓటరు కార్డును తీసుకెళ్లాలి. ఒకవేళ ఓటర్ కార్డ్ అందుబాటులో లేకపోతే, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఎన్ఆర్ఈజీఎస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, పాస్‌పోర్టుతో పాటు 12 రకాల గుర్తింపు కార్డుల్లో దేనినైనా పోలింగ్ అధికారికి చూపించి ఓటు వేయొచ్చు. ఇక వెబ్‌సైట్‌తోనే కాకుండా 'ఓటర్ హెల్ప్‌లైన్' యాప్‌లోనూ ఓటర్ స్లిప్ పొందొచ్చు. ఇందుకోసం ముందుగా ప్లేస్టోర్ నుంచి 'ఓటర్ హెల్ప్‌లైన్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం ఆ యాప్ సాయంతో ఓటరు కార్డుపై ఉండే క్యూర్ కోడ్‌ను స్కాన్ చేయాలి. లేదా ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ ఎంటర్ చేయాలి. వెంటనే మీ వివరాలతోపాటు పోలింగ్ కేంద్రం, సమయం తదితర వివరాలన్నీ పొందవచ్చు. స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ కూడా తీసుకోవచ్చు.

# బరి గీసి బరితెగించాలా..!

- తెలంగాణ కోసం సచ్చినోడెవడు ?
- బతికినోడు ఎవడు.!
- తెలంగాణ వచ్చినంక బాగుపదింది ఎవడు.!
- చెడిందెవడు.!?
- ఉద్యోగాలు వచ్చింది ఎవరి కుటుంబానికి.?
- రాష్ట్రం కోసం కొట్లాడిన యువకులక. ?

జయభేరి, సూర్యాపేట :

చెట్టు అంత కొడుకుని కోల్పోయిన శ్రీకాంతచారి తల్లి తండ్లాడిన అలాంటి ఎందరో తల్లుల కొడుకుల కూతుర్ల, గోసబడిన పాణాలు కోల్పోయిన కుటుంబాలక ఇకనైనా.? ఆలోచించాలి. ముందుంది మన భవిష్యత్తు. కులగణన జరగాలి. 99 శాతం ఉన్న మనం ఒక్క శాతం ఉన్న రెడ్డి కుల పెత్తం దారులను తరిమికొట్టాలా.? చదువుల పుట్ట లై కొలువుల కొట్లాటలో కొండెక్కి న జీవులు ఎన్నో ఉన్నత చదువులు చదివి ఉద్యోగ వేటలో


మృతి చెందిన శ్రీకాంత్
(ఫైల్ ఫొటోలు)

బలైన యువతి యువకుల యాతన ఎవరికి పట్టదాయే కొలువుల ఉత్తర్వు వచ్చింది మొదలు పుస్తకాలతో కుస్తీ పడితిమి పరీక్షలు బాగా రాసి ఉద్యోగం దొరుకుతుంది అన్న ఆశతో ఉండగా పేపరు అమ్ముడు పోయింది నీ బతుకు మీద బండపడే గ్రూప్ ఫోర్త్ రాసి ఆరునెలలు కా వస్తున్నా నియామకం జరుగలే పోలీసులు నియామకం జరుగలే గురుకుల నియామకం జరుగలే గ్రూప్ టు సరేసరీ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ అంతే పై ఉద్యోగ నియామకాలకు అడుగని E C అనుమతి రైతు బంధు కు మాత్రమే ఎందుకు అడిగి నట్టో చదువు కున్న యువత జర ఆలోచన చేయాలే ఏమైంది ఈనాడు చదువు దూరం ఉద్యోగం అనేది వద్దనే పరిస్థితిని కల్పిస్తుండు దీనికి ఉన్న చదువులు చదివి న వారు కూడా ఏమరుపాటుగా ఉండి ప్రభుత్వం తమ ఇంటి కార్యమేదో చక్కదిద్దనట్టు వత్తాసు ఇస్తే ఎట్లా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కోసం కూసున్నోనికి తెలుస్తుంది అంతరంగిక బాద చదివి న చన్నాసులు కొందరు పోటీ పరీక్షలకు పోటీ పడలేక చదివి నోని జీవితం తో చెలగాటం ఆడుతున్నరు. పరీక్ష లు మాటి మాటికి రద్దు చేసే మొద్దు ప్రభుత్వానికి వత్తాసు పలుకటేంది చదువరులు అన్నలారా, తమ్ముల్లారా,. ఇప్పుడేనా ఆలోచించాలే .. బరి గీసి బరితెగించాలా.! తెలంగాణ కోసం సచ్చినోడెవడు ,బతికినోడు ఎవడు.! తెలంగాణ వచ్చినంక బాగుపడేది ఎవడు.! చెడిందెవడు.!? ఉద్యోగాలు వచ్చింది ఎవరి కుటుంబానికి.? యువకులక. ? శ్రీకాంతచారి లాంటి గోసబడిన పాణాలు కోల్పోయిన కుటుంబాలక ఇకనైనా.? ఆలోచించాలి .ముందుంది మన భవిష్యత్తు. కులగణన జరగాలి. 99 శాతం ఉన్న మనం ఒక్క శాతం ఉన్న రెడ్డి కుల పెత్తం దారులను తరిమికొట్టాలా జై భీమ్.



మీ ఎడిటర్

# మాపై జులుం చలా ఇస్తే..

## బడుగుల మంత ఏకమై తరిమి కొడతాం

- బడుగుల జోలికొస్తే ఐదు నిమిషాల్లో సూర్యాపేట నుంచి ఖాళీ చేయిస్తాం..
- అక్రమ బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదు
- బహుజనులంతా ఏకమై తరిమికొడతారు
- బీఎస్పీ వైపు భారీగా తరలివస్తున్న ప్రజలు
- కోలాటంతో స్వాగతం పలుకుతున్న మహిళలు
- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

జయభేరి, సూర్యాపేట :

బహుజనులను బెదిరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జగదీశ్ రెడ్డి ఖబర్దార్ బహుజనులంతా ఏకమైతే ఐదు నిమిషాల్లో సూర్యాపేట నుంచి తరిమి కొడతారని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ హెచ్చరించారు. ఆదివారం ఆత్మకూరు (s) మండలం ఎనుబాముల, ముక్కుడుదేవులపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ వైపు చూస్తున్న బహుజనులను బెదిరించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. బహుజనులంతా ఏకమైతే ఐదు నిమిషాల్లో సూర్యాపేట ఖాళీ చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. దగా కోరు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసినది ఇక చాలని అన్నారు. నవంబర్ 30న జరగబోయే





ఎన్నికలలో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు మంత్రి జగదీష్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గతంలో నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెట్టి ఓట్లు అడగడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిగ్గు ఉండాలని అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు. భోజన వాదం గెలవాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాలలోని మహిళలు కోలాటంతో జానన్నకు ఘన స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో ఇస్తాలాపురం ఎంపీటీసీ చెరుకు ఇందిరా శ్రీను గారు, పాతర్ల పహాడ్ సర్పంచ్ కేశబోయిన మల్లయ్య గారు ,ఆత్మకూర్(S)మహిళా మండలి అధ్యక్షురాలు భానోత్ కళ్యాణి గారు, బయ్య గంగయ్య,కలకోట్ల హరి ప్రసాద్, వర్రె సైదులు,వర్రె బిక్షం,భారి అశోక్,వీరబోయిన లింగయ్య,MD ఖాజా సుల్తాన్,వెన్నె మల్ల సామెల్,కలకోట్ల పవన్, నీతిన్,పాండు,బయ్య లింగయ్య,ఇరుగు నవీన్ బయ్య రాజేష్,గ్రామస్తులు, BSP పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిభందనలు ఉల్లంఘించిన కటిన చర్యలు తప్పవు

- ఎన్నికల దృష్ట్యా ఓటర్లు, ప్రజలు ఎన్నికల నిభందనలు, పోలీసు సూచనలు పాటించాలి
- స్థానికేతరులు, ఓటరు కానీవారు గ్రామాల్లో, వార్డుల్లో ఉండొద్దు
- కొత్తవ్యక్తులకు ఇండ్లల్లో, లాడ్జ లనందు ఆశ్రయం ఇవ్వరాదు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ, రాహుల్ హెగ్డే ఐపిఎస్


జయభేరి, సూర్యాపేట :



ఎన్నికల సమయం సమీపిస్తున్నందున 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల రోజైన 30వ తేది సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48 గంటల నిభందనలు అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ తెలిపినారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48 గంటల నుండి నిబంధనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కానివారు గ్రామాల్లో, వార్డుల్లో ఆశ్రయం తీసుకుని ఉండరాదు అని ఎస్పీ వివరించారు. హోటల్స్, లాడ్జ్ ల నందు కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దు, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దు అని తెలిపినారు. అలాగే ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలని అన్నారు. దీనిలో భాగంగా 72 గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసు తనిఖీలు నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాలు, వార్డ్స్ నందు నిశితమైన నిఘా ఉంచుతున్నాము. కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, పారామిలిటరీ సిబ్బందితో గ్రామాల్లో ఏరియా డామినేషన్, ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తున్నాం అని తెలిపినారు. హోటల్స్, లాడ్జ్ లు, ఆశ్రయ కేంద్రాలు తనిఖీ చేస్తాం అని అన్నారు. కొత్త వ్యక్తుల సమాచారాన్ని పోలీసు వారికి ఇవ్వాలని కోరినారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన, నిభందనలు ఉల్లంఘించిన కటిన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు.




భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే IPS, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి గౌరవవందనం చేసి ఘనంగా నివాళి ఘటించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి నాగేశ్వరరావు, DSP రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, RI నారాయణ రాజు, RSI లు, SI లు, సిబ్బంది పాల్గొన్నారు.




## రోడ్ షోలో డ్యాన్స్ చేసిన ప్రియాంక

ప్రియాంక గాంధీ ఖమ్మంలో రోడ్ షో నిర్వహించారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఆమె ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు, పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎల్పీనేత భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ప్రియాంక గాంధీని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరయ్యారు. రోడ్లన్నీ ఎటు చూసినా వాహనాలతో కిక్కిరిసిపోయింది. మధిర టౌన్‌లో కిలోమీటర్ల పొవునా అభిమానులు క్యూ కట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారంలో వేగం పెంచింది. ఒకవైపు రాహుల్ తన ప్రసంగాలతో సభలు ఏర్పాటు చేస్తుంటే ప్రియాంక రోడ్ షోలతో జనంలోకి వెళ్లారు. ప్రచార రథంపైకి ఎక్కిన ప్రియాంకా గాంధీ లంబాడీ మహిళలతో కలిసి నృత్య చేశారు. ప్రియాంక డ్యాన్స్ చూసిన అభిమానులు కేరింతలు కొడుతూ, రంగురంగుల కాగితాలు గాల్లో ఎగిరేస్తూ ఆనందంలో తేలిపోయారు. ఈ రోడ్ షోతో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలో సరికొత్త జోష్ నింపారు ప్రియాంక. ప్రియాంక గాంధీని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరయ్యారు. రోడ్లన్నీ ఎటు చూసినా వాహనాలతో కిక్కిరిసిపోయింది. మధిర టౌన్‌లో కిలోమీటర్ల పొవునా అభిమానులు క్యూ కట్టారు. ప్రజలకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు ప్రియాంకా గాంధీ. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతో పాటూ మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా కోరారు. ప్రియాంక గాంధీ ఖమ్మంలో రోడ్ షో నిర్వహించారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఆమె ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు, పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎల్పీనేత భట్టి విక్రమార్క పాల్గొన్నారు.



## విద్యార్థులని పట్టించుకున్న పాపాన పోలేదు

జయభేరి, మేడిపల్లి :

ఈ ఎన్నికలు మేడ్చల్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు, ప్రజా పాలన కావాలో రాచరికపు పాలన కావాలో నిర్ణయించే ఎన్నికలు . ఆలోచించి ఓటు వెయ్యండి బంగారు భవిష్యత్తుకి పునాదులు నిర్మించండి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఘట్కేసర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనపూర్, ప్రతాప్ సింగారం, కాచవాని సింగారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, జడ్పీ ఛైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి గార్లతో కలిసి పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. స్థానికత కోసం తెచ్చుకున్న తెలంగాణ లో నేడు ఉద్యోగాలు లేక పిల్లలు హాస్టల్స్ లో ఉంటూ ఇంటికి పోలేక ఆత్మహత్యలకి పాల్పడుతున్నారు. నిర్వహించిన పరీక్షలు పేపర్ లీకేజీలు అయ్యి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ఆ విద్యార్థులని పట్టించుకున్న పాపాన పోలేదు. కాబట్టీ పైన కేసీఆర్ని ఇక్కడ ఉన్న అర్థిక దోపిడీదారుడు కబ్జాకోర్ మల్లా రెడ్డిని ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సొంత ప్రయోజనాల కోసం తప్పా నిరుపేదల కష్టాలని పాలుపంచుకునే నాయకుడు మల్లారెడ్డి కాదని ప్రజలు గుర్తించాలి అని కొరారు.





## మరో రెండు రోజుల్లో నీ ఖేల్ ఖతం దుకాన్ బంద్

జయభేరి, మేడిపల్లి :

"కబ్జాకోరు మల్లారెడ్డి నీ కాలం ముగిసింది, మరో రెండు రోజుల్లో నీ ఖేల్ ఖతం దుకాన్ బంద్" తోటకూర వజ్రేష్ యాదవ్. ఉన్న సమస్యలను పరిష్కరించకుండ BRS ప్రభుత్వం కొత్త సమస్యలకి తెర తీస్తుంది అని అన్నారు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఆర్ఎన్ఎస్, మారుతీ నగర్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాలుగొన్న ఆయన BRS ప్రభుత్వం, మల్లారెడ్డి మీద విరుచుకుపడ్డారు. 3040 సంవత్సరాలుగా లేని వక్ఫ్ బోర్డు సమస్య ఇప్పుడేల వచ్చింది అని మండిపడ్డారు. 10 సంవత్సరములుగా చూపని పారిష్కారం ఇప్పుడెలా చూపిస్తారని, అధికారం ఉన్నపుడు చెయ్యనోడు మల్ల అధికారం ఇస్తే ఎలా చేస్తాడో ఒకసారి ప్రజలు ఆలోచించాలి అని అన్నారు.మాయ మాటలు చెప్పి ప్రజలని మల్లా రెడ్డి మబ్బే పెడుతున్నారని, వక్ఫ్ బోర్డు సమస్యకి పరిష్కారం కాంగ్రెస్ పార్టీ చూపిస్తుంది అని భరోసా ఇచ్చారు.



# అనన్య పాండేకు ఇష్టమైన డ్రింక్ ఇదే..!

ఉదయాన్నే కాఫీ తాగనిదే మనలో చాలా మందికి రోజు ప్రారంభం కాదు. కాఫీతో రోజును ప్రారంభిస్తే రోజంతా ఉత్సాహం, ఉత్తేజం వెన్నంటి ఉంటాయని కాఫీతో ఆ కిక్కే వేరని అంటుంటారు. కాపిచినో, ఎస్ప్రెస్సో, ఫ్లాట్ వైట్, కార్టడో వెరైటీ ఏదైనా కాఫీతో సేద తీరాల్సిందే అనే వారే అధికం. ఇక మనతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు కాఫీని ఆస్వాదించకుండా రోజు గడపలేం అంటున్నారు. ఇటీవల బాలీవుడ్ భామ అనన్య పాండే తన ఇన్‌స్టా గ్రాం స్టోరీస్‌లో ఆమె కాఫీ మగ్ ఫొటోను షేర్ చేశారు. తనను దీటుగా మలిచేవి అంటూ ఈ ఫొటోకు ఆమె క్యాప్షన్ ఇచ్చారు.





## రాజీ లేకుండా కష్టపడుతున్న తారక్

'ఆర్.ఆర్.ఆర్' తర్వాత తారక్ నుంచి సినిమా రాలేదు. పైగా రాజమౌళీ సినిమా తర్వాత సినిమా అంటే, సదరు దర్శక, నిర్మాతలకు భయం, బాధ్యత రెండూ ఉండాల్సిందే. ఓ విధంగా దర్శకుడికి ఇది సవాల్. కొరటాల శివకైతే డబుల్ సవాల్. అందుకే కసితో తెరకెక్కిస్తున్నాడు 'దేవర'ను. హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌ని, విలన్‌గా సైఫ్ అలీఖాన్‌ని తీసుకున్నాడు. యాక్షన్ సన్నివేశాల కోసం హాలీవుడ్ నుంచి ఫైట్ మాస్టర్లను దింపాడు. తారక్‌తో ప్రమాదకరమైన విన్యాసాలే చేయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. తారక్ కూడా రాజీ లేకుండా కష్టపడుతున్నాడని యూనిట్ వర్గాల సమాచారం. కథ రీత్యా ఇందులో అండర్‌వాటర్‌లో ఫైట్ ఉంటుందట. దానికోసం రోజుల తరబడి శిక్షణ కూడా తీసుకున్నాడట తారక్. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు హైలైట్ కానున్నాయని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. తారక్, జాన్వీల మధ్య కీలక సన్నివేశాలను కొరటాల తెరకెక్కిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న 'దేవర' తొలి భాగం వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల కానుంది.

## చలిలో టబ్‌లో కూర్చున్న సమంతా..

ఆరోగ్యం చేజారుతుందని తెలియగానే మనిషిలో జాగ్రత్తలు పెరిగిపోతుంటాయి. శరీరంపై ఎక్కడలేని శ్రద్ధ మొదలవుతుంది. మనిషి నైజం అది. దానికి సమంత కూడా మినహాయింపేంకాదు. తను మయోసైటిస్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ డిసీజ్ ఉందని తెలిసినప్పట్నుంచీ దాన్ని తగ్గించుకోవటానికి తను ఎంత శ్రమపడుతుందో మాటల్లో చెప్పలేం. విదేశాల్లో వైద్యం చేయించుకుంటూ, కఠినమైన వ్యాయామాలు చేస్తూ, మనసును ఉల్లాసంగా ఉంచుకుంటూ, ఇష్టమైన పనులు చేస్తూ, ఓ వైపు జీవితాన్ని ఎంజాయ్ చేస్తూ, మరోవైపు వ్యాధిని కూడా తగ్గించుకుంటూ క్రమబద్ధమైన జీవితాన్ని గడుపుతుంది సామ్. ఇందులో భాగంగా రీసెంట్‌గా తన ఇన్‌స్టాలో ఓ వీడియోను పోస్ట్ చేసింది సమంత. ఈ వీడియోలో తను 150 డిగ్రీల చలిలో ఉండే ఓ టబ్‌లో కూర్చుంది. దీన్ని క్రైరో థెరపీ అంటారని, దీనివల్ల వ్యాధికారక క్రిములతో పోరాడే తెల్లరక్తకణాలు పెరుగుతాయని, అలాగే రక్తప్రసరణ సరిగ్గా జరుగుతుందని సమంత పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియోను అభిమానులు బాగా వైరల్ చేస్తున్నారు.






## క్లూస్ టీమ్ నేపథ్యంలో..

కార్తీక్‌రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'అథర్వ'. మహేష్ రెడ్డి దర్శకుడు. సుభాష్ నూతలపాటి నిర్మాత. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తూ శనివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఒక నేరం జరిగినప్పుడు క్లూ అనేది చాలా ముఖ్యం. సరైన ఆధారాలు లేకుండా కేసును పరిశోధించలేం. క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో కీలమైన క్లూస్ డిపార్ట్‌మెంట్ నేపథ్యంలో నడిచే కథ ఇది. ఈ సినిమాలో హీరో కార్తీక్‌రాజు బయోమెట్రిక్ ఎనలిస్ట్‌గా కనిపిస్తారు. సిమ్రాన్ చౌదరి జర్నలిస్ట్‌గా నటిస్తున్నది. సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్‌గా ఆకట్టుకుంటుంది' అన్నారు. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని కథాంశమిదని హీరో కార్తీక్ రాజు తెలిపారు. టీమ్ అంత పాషన్‌తో ఈ సినిమాను తెరకెక్కించామని నిర్మాత పేర్కొన్నారు.

## ఒక్కటైన అమలాపాల్‌జగత్ దేశాయ్.. ట్రెండింగ్‌లో స్టిల్స్

మాలీవుడ్ నుంచి వచ్చి.. తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది అమలాపాల్. మలయాళం, తమిళం, తెలుగు భాషల్లో సినిమాలు చేస్తున్న అమలాపాల్ రెండో పెళ్లికి రెడీ అయినట్టు ఇటీవలే అప్‌డేట్ కూడా వచ్చింది. అమలాపాల్ లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్, టూరిజం, హాస్పిటాలిటీ ప్రొఫెషనల్ జగత్ దేశాయ్ తో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. ఇవాళ కోచిలో జరిగిన వెడ్డింగ్ ఈవెంట్‌లో అమలాపాల్‌జగత్ దేశాయ్ ఒక్కటయ్యారు. దీనికి సంబంధించిన స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఇటీవలే బర్త్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా అమలాపాల్‌కు జగత్ దేశాయ్ వెడ్డింగ్ ప్రపోజల్ పెట్టాడు. అంతేకాదు అమలాపాల్ ఎంగేజ్‌మెంట్ వైబ్స్‌కు సంబంధించిన స్టిల్స్ ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. అందరూ కలిసి జీవితకాలం కలిసే జీవించే వేడుకను మొదలుపెట్టిన పార్టీ నుంచి మా ప్రేమ కథ చిగురిస్తుంది.. అంటూ అమలాపాల్ షేర్ చేసిన ఫొటోలు, వీడియో నెట్టింట వైరల్ అవుతున్నాయి. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన అమలాపాల్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. మలాపాల్ ప్రస్తుతం మలయాళంలో Dvija సినిమా చేస్తోంది. Aadujeevithamలో కూడా నటిస్తోండగా.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. దీంతోపాటు మరో సినిమాలో కూడా నటిస్తోంది. అమలాపాల్ పాపులర్ డైరెక్టర్ ఏఎల్ విజయ్‌ను 2014లో పెళ్లి చేసుకోగా... ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో 2017తో విజయ్ నుంచి విడాకులు తీసుకుందని తెలిసిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com